www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -345 సోమవారం 23 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## రైతుబంధు పాలన పోయి రాబందుల పాలన

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**హైదరాబాద్‌మార్చి 22 ప్రజావినికిడి**
రైతుబంధు పాలన పోయి రాబందుల పాలన వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్ ద్వారా స్పందించారు. పండించిన పంటను కాంగ్రెస్ సర్కారు కొనకపోవడంతో నానాకష్టాలు పడుతున్న రైతన్నల గోడు తెలుసుకునేందుకు నవంబర్ 18న తాను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్‌కు వెళ్లానని గుర్తు చేశారు.అంతకు ముందురోజే ఆదిలాబాద్ జిల్లా ఆర్లీ(బీ)కి గ్రామానికి చెందిన తుడుం గణపతి మీడియాతో కష్టాలు చెప్పుకుంటూ కన్నీటి పర్యంతం అయ్యారని గుర్తు చేశారు. నాలుగు రోజులుగా మార్కెట్ యార్డులో ఉంటున్నా ఆయన సోయాబీన్ పంటను కొనడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు ఇట్లాగే పంటను కొనకుండా వేధిస్తే, ఆయనకు మరణం తప్ప మరోమార్గం లేదని రోదించారని వివరించారు.రుణమాఫీ కాక, రైతుభరోసా రాక, అప్పుల బాధ తీవ్రమై మూడు రోజుల క్రితం గణపతి ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదనీ, ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యనే అని తెలిపారు.

# మళ్ళీ మాదే అధికారం




## రూ.3500 కోట్ల రైతు భరోసా విడుదల

- ఎగుమతులు చేసే స్థాయికి రైతులు ఎదగాలి
- సిద్దిపేటలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మంత్రి పదవి
- వ్యవసాయమూ తెలుసు..
- చీడపీడలకు ఏ మందు వేయాలో తెలుసు
- అన్ని నియోజకవర్గాల్లో సమానంగా అభివృద్ధి
- : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- నర్మెట్టలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం,
- వంట నూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన



**మెదక్ మార్చి 22 ప్రజావినికిడి**
"రైతులు ఒకే విధంగా పంటలు వేయకుండా పంటల మార్పిడి చేసుకోవాలి.. దానివల్ల పంటలు పుష్కలంగా పండి ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటారు. వాణిజ్య పంటల సాగువైపు మళ్లాలి. రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నాం.. రాష్ట్రంలోని 73 లక్షల మంది రైతులకు ఈ పెట్టుబడి సాయం అందనుంది. రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలో నర్మెట్ట గ్రామంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ పరిశ్రమను ఆదివారం మంత్రులతో కలిసి ప్రారంభించారు.అక్కడే నిర్మించతలపెట్టిన వంటనూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు ఉత్సవాల బహిరంగ సభలో రైతు భరోసా నిధులను సీఎం విడుదల చేశారు. ఇవాళ బ్యాంకులకు సెలవు దినం కావడంతో రైతుల ఖాతాల్లో రేపు డబ్బులు జమ కానున్నాయి. తొలి విడతగా ఎకరంలోపు ఉన్న రైతులకు రూ.3,600కోట్లు ఖాతాల్లో జమకానున్నాయని, **మిగతా 2లో...**



2లో.

## మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

- తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ పరిధి విస్తరణ
- వర్సిటీ కిందకు 113 పాలిటెక్నిక్, 282 ఐటీఐ కాలేజీలు
- రద్దు కానున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి
- ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి స్కిల్స్ యూనివర్సిటీ
- విద్యా విధానం-2026 సిఫార్సుల మేరకు కీలక మార్పులు

## ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు: పవన్




**అమరావతి, మార్చి 22 ప్రజావినికిడి**
సమస్త జీవజాతులకూ ప్రాణాధారమైన నీటి ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడంతో పాటు నీటి సంరక్షణకు ఎన్డీయే రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎక్స్ వేదికగా తెలిపారు. 'పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల ద్వారా జల్‌జీవన్ మిషన్, ఉపాధి హామీ పథకం సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా పలు నీటి సంరక్షణ, నీటి సరఫరా కార్యక్రమాలు చేపట్టాం. సుస్థిర నీటి వనరుల అభివృద్ధి నుంచి సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ కోసం తీసుకుంటున్న ఈ చర్యలు భవిష్యత్తు అవసరాలకు నీటి భద్రతను కల్పిస్తాయి' అని పవన్ పేర్కొన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా.. ప్రతి నీటి బొట్టునూ సంరక్షిద్దాం-మన భవిష్యత్తును రక్షిద్దాం అని ప్రతినబూనాలని పవన్ పిలుపునిచ్చారు.

### ఏపీ పరిశ్రమల చరిత్రలో

## కొత్త అధ్యాయం...

### నేడు అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌కు చంద్రబాబు శంకుస్థాపన

**అమరావతి, మార్చి 22 ప్రజావినికిడి**
ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. రాష్ట్ర ఉక్కు రంగంలో ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా అత్యంత భారీ పెట్టుబడికి మార్గం సుగమం అయింది. ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు దిగ్గజం ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ (ఏఎంఎన్ఎస్) ఇండియా, రాష్ట్రంలో రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. **మిగతా 2లో...**




## 25 ఏళ్లుగా అధికారంలో..

### ప్రభుత్వాధినేతగా ప్రధాని మోదీ సరికొత్త రికార్డు

- భారత్‌లో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా మోదీ రికార్డు
- సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు బ్రేక్
- సీఎంగా, పీఎంగా కలిపి 25వ సంవత్సరంలోకి అడుగు
- సోషల్ మీడియాలోనూ అరుదైన మైలురాళ్లు దాటిన ప్రధాని


2లో.

# హైదరాబాద్‌ను మించి.. అమరావతి!

## ఐఎస్‌బీ లెర్నింగ్ సమ్మిట్-2026లో చంద్రబాబు



- అన్ని విధాలా రాజధాని అభివృద్ధి
- నాలెడ్జ్ ఎకానమీని ఊహించే ఐటీకి ప్రోత్సాహం
- సెల్‌ఫోన్ల గురించి మాట్లాడితే.. చులకన చేశారు
- వైసీపీవాళ్లు అమరావతిని శ్మశానమని గేలి చేశారు
- తిరుమల దర్శనాలలో ఏఐ టెక్నాలజీ వినియోగం
- కల్తీ నెయ్యికి ఆస్కారం లేకుండా ప్రయోగశాలలు
- భవిష్యత్తులో ఏఐ, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం

**హైదరాబాద్, మార్చి 22 ప్రజావినికిడి**
ఏపీ రాజధాని అమరావతిని హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని నిర్మాణం కోసం భూ సమీకరణ చేశామన్నారు. రాజధానిని అద్భుత నగరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. వైసీపీ హయంలో నాటి పాలకులు అమరావతిని శ్మశానం అంటూ గేలి చేశారని, తర్వాత దాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. 2024లో తమ ప్రభుత్వం వచ్చాక రాజధానిని పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. అమరావతిని స్మార్ట్, బ్లూ-గ్రీన్ రాజధానిగా అభివృద్ధి చేయడంతో పాటు హైదరాబాద్‌ను మించి ఎదిగేలా లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. అమరావతిలో త్వరలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, భవిష్యత్‌లో క్వాంటం పరికరాల తయారీకి కూడా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఇండియన్ **మిగతా 2లో...**



# ట్రంప్ అల్టిమేటం

## హార్మోజ్ తెరుచుకుంటే విద్యుత్ సంస్థలు పేల్చేస్తాం

- హర్మూజ్ తెరిచే ఉంది... ట్రంప్ అల్టిమేటానికి ఇరాన్ కౌంటర్
- 48 గంటల్లో హర్మూజ్ జలసంధి తెరవకుంటే దాడులంటూ ట్రంప్ హెచ్చరిక
- ప్రపంచ చమురు రవాణాపై తీవ్ర ప్రభావం చూపే పరిణామం
- హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక ప్రకటన
- శత్రు దేశాల నౌకలు మినహా అన్నింటికీ ప్రవేశం ఉందని వెల్లడి


2లో.

# హైదరాబాద్‌ను మించి.. అమరావతి!

**మొదటిపేజీ తరువాయి**

స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, సాంకేతికత, ఆర్థిక సంస్కరణలు, భవిష్యత్ ప్రణాళికలపై ప్రసంగించారు. ఆయన ఏమన్నారంటే..

1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకున్నాం. అదేదిశగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయ ఆధారిత రాష్ట్రం నుంచి పారిశ్రామిక, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అడుగులు వేశాం. ఐటీకి సూచికగా సైబర్ టవర్స్‌ను నిర్మించాం. 'నాలెడ్జ్ ఎకానమీ' భవిష్యత్తుని ముందుగానే అంచనా వేసి ఐటీ రంగాన్ని ప్రోత్సహించాం. దీంతో బెంగుళూరు, చెన్నైలాంటి నగరాలను వదలి అంతర్జాతీయ సంస్థలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో అడుగుపెట్టాయి. అప్పట్లో నేను సెల్‌ఫోన్ గురించి మాట్లాడితే పంపుసెట్ల గురించి మాట్లాడాలని విమర్శించారు. జీనోమ్ వ్యాలీ ఏర్పాటు, ఐఎవీసబీ స్థాపన, ఫార్మా రంగంలో రెండు తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో నిలవడం కూడా అప్పటి నిర్ణయాల ఫలితమే. కరోనా సమయంలో హైదరాబాద్ నుంచి ప్రపంచానికి వ్యాక్సిన్ సరఫరా జరగడం ఈ ఎకోసిస్టం విజయానికి నిదర్శనం.

వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. 2024లో తిరిగి అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రమంతా సర్వనాశనం అయింది. విభజన సమయం కంటే దారుణంగా రాష్ట్ర పరిస్థితి తయారైంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనపై వేగంగా నిర్ణయాలు తీసుకున్నాం. ప్రస్తుతం పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ ముందంజలో ఉంది. ఇప్పటి వరకు దాదాపు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చాం. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి అత్యంత కీలకం. గోదావరిలో భారీ వరదలు వచ్చినా తట్టుకునేలా దీన్ని నిర్మిస్తున్నాం. 2019 నాటికి 72 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశాం. తర్వాత కాలంలో వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ రూ.1000 కోట్ల వ్యయంతో పనులు చేపట్టాల్సి వస్తోంది. త్వరలో ఈ ప్రాజెక్టును పూర్తిచేసి ఇతర రాష్ట్రాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాం. అలాగే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తూ, విశాఖలో గూగుల్, రిలయన్స్ సహా డేటా సెంటర్లు ఏర్పాటు చేయనున్నాం.

భవిష్యత్ సాంకేతికతలో కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటం, డ్రోన్స్, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం. వీటికి అనుగుణంగా డ్రోన్ సిటీలు, స్పేస్, ఎలక్ట్రానిక్స్ హబ్‌లను అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక ఇంధనాలు విద్యు త్ రంగాన్ని ప్రభావితం చేస్తాయి. తక్కువ ఖర్చుతో విద్యుత్ అందించడమే లక్ష్యం. ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఇంధన కొరతలు, ముఖ్యంగా ఎల్పీజీ కొరత నేపథ్యంలో పీఎన్జీ ప్రాధాన్యం పెరిగింది. దక్షిణ భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానంలో నిలుస్తుంది.

తిరుమలలో ఏఐ సాంతికేతికతను వినియోగించి దర్శనాల సామర్థ్యాన్ని 15--20 శాతం పెంచనున్నాం. ప్రసాదాల తయారీలో వినియోగించే పదార్థాలను ఆధునిక ప్రయోగశాలల ద్వారా నిరంతరం పరీక్షిస్తున్నాం. గతంలో ఉన్నట్లుగా కల్తీ నెయ్యి సమస్యలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నాం. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేలా 'డిజిటల్ హెల్త్ రికార్డులు' రూపొందిస్తున్నాం. భవిష్యత్తులో ఏఐ డాక్టరేవీ సవలు అందుబాటులోకి తీసుకురానున్నాం. రైతులకు ఏఐ ఆధారిత సేవలు అందించి వ్యవసాయాన్ని ఆధునికీకరించనున్నాం. ఉద్యాన, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఎగుమతులను పెంచాలని యువ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు.. 15 శాతం స్థిర వృద్ధి రేటు సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్తులో జనాభా అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని 'పాపులేషన్ మేనేజ్‌మెంట్'పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.


పీపీపీ మోడల్ ద్వారా మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. "పీపీపీ విధానంలో చేపట్టిన జేగురుపాడు విద్యుత్ ప్రాజెక్టు వంటివి విజయవంతమయ్యాయి. గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారులు, ఎయిర్‌పోర్టులు వంటివి దేశ అభివృద్ధికి దోహదపడ్డాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం అరకు కాఫీని ప్రపంచ మార్కెట్లో ప్రమోట్ చేయడానికి 'నాంది' ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రస్తుతం దీనిని గ్లోబల్ స్థాయిలో ప్రోత్సహించేందుకు ఆనంద్ మహీంద్ర లాంటి ప్రముఖులు ముందుకు వస్తున్నారు. పేదల ఆర్థిక, సామాజిక పురోగతికి పీ4 కార్యక్రమం కీలకం. 'గివ్ బ్యాక్ టు సొసైటీ' భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలి." అని సీఎం పిలుపునిచ్చారు.

# 25 ఏళ్లుగా అధికారంలో..

## ప్రభుత్వాధినేతగా ప్రధాని మోదీ సరికొత్త రికార్డు

**హైదరాబాద్ ,మార్చి 22 ప్రజావినికిడి**

ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఓ చారిత్రక మైలురాయిని అందుకున్నారు. ఎన్నికైన ప్రభుత్వానికి అత్యధిక కాలం అధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ప్రజా జీవితంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఆయన 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు.



పవన్ కుమార్ చామ్లింగ్ సిక్కిం సీఎంగా 8,930 రోజులు పదవిలో కొనసాగగా, నరేంద్ర మోదీ ఆ రికార్డును దాటి 8,931 రోజులు పూర్తి చేసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు. ఈ అరుదైన మైలురాయి ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి, నిరంతర ప్రజాసేవకు నిదర్శనంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### సీఎంగా, పీఎంగా అత్యధిక కాలం

నరేంద్ర మోదీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. 2014 మే 21 వరకు, దాదాపు 13 ఏళ్లకు పైగా ఆ పదవిలో కొనసాగి, గుజరాత్‌కు అత్యధిక కాలం పనిచేసిన సీఎంగా నిలిచారు. అనంతరం 2014 మే 26న 14వ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత జన్మించి ప్రధాని అయిన తొలి వ్యక్తిగా, వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నేతగా ఆయనకు పలు రికార్డులు ఉన్నాయి. పూర్తి మెజారిటీ సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా, రెండు పూర్తి పదవీకాలాలు పూర్తిచేసి మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా ఆయన ఘనత సాధించారు.

### సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లు

రాజకీయ రికార్డులతో పాటు, డిజిటల్ ప్రపంచంలోనూ మోదీ తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ ఏడాది ఆయన సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లను దాటారు. ఇటీవలే తన యూట్యూబ్ ఛానెల్‌లో 3 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సంపాదించుకుని, ప్రపంచ నేతల్లో అగ్రస్థానంలో నిలిచారు. గత ఫిబ్రవరిలో ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల మంది ఫాలోవర్లను దాటిన తొలి ప్రపంచ నేతగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయనకు ఇన్‌స్టాలో 10.1 కోట్ల మంది, ఎక్స్ (ట్విట్టర్) లో 10.64 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

# మళ్ళీ మాదే అధికారం

**మొదటిపేజీ తరువాయి**

ఆ తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు, చివరి విడత గా రూ.2,760 కోట్లు విడుదల చేయను న్నామని తెలిపారు. మొత్తం 45 రోజుల్లో రైతు భరోసా కింద 9వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో కేసీఆర్ హయాంలో రైతుల కోసం ప్రతినెలా రూ.2533 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం 28 నెలల్లో ప్రతి నెలా రూ.5500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందని చెప్పారు. తుఫాన్‌కి కామారెడ్డి ప్రాంతాల్లోని పొలాల్లో ఇసుక మేటలు వేశాయని, పంట నష్టం జరిగితే ఎకరానికి రూ.10 వేల పరిహారం ఇచ్చామని అన్నారు. ఈ 28 నెలల్లో రైతుల కోసం లక్షా 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు.

### రైతులు వాణిజ్య పంటల వైపు వెళ్లాలి..

ఒకప్పుడు క్వింటాల్ పసుపు అమ్మితే తులం బంగారం వచ్చేది, కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని సీఎం అన్నారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాలని సూచించారు. రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని, రంగారెడ్డి జిల్లా చుట్టూ ఒకప్పుడు పాడి పరిశ్రమ, పండ్ల తోటలు ఉండేవని, ఇప్పుడు రియల్ ఎస్టేట్‌తో అవన్నీ కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట మార్పిడి కోసం రైతులు పూనుకోవాలని, మిల్లెట్స్, ఆకు కూరలు లాంటి పంటలు పండించాలని సూచించారు.

### ప్రయివేటు మోజు వద్దు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్ద రైతు.. వ్యవసాయం గురించి ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియకపోవచ్చని, ఆయన వ్యవసాయశాఖ మంత్రిగా ఉండటం మన అదృష్టమని ముఖ్యమంత్రి అన్నారు. పంట మార్పిడి కోసం కృషి చేయాలని బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ప్రధానిని కలుస్తామన్నారు.



మహిళల కోసం సోదరుడిగా నిలబడుతానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అత్యుత్తమ శిక్షణ పొందిన టీచర్లు లక్ష మందికిపైగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చేసే బాధ్యత తీసుకున్నామని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు.

నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రయివేట్ మోజులో పడొద్దు.. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఇంజినీరింగ్ పూర్తి చేస్తే ఉద్యోగం వస్తుందన్న గ్యారెంటీ లేదు కానీ ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు)లో చదువుకుంటే ఉద్యోగం కల్పించే బాధ్యత తనది అని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఏటీసీల్లో చదివే విద్యార్థులకు ప్రతినెలా రూ.2వేల చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తామని తెలిపారు.

### సిద్దిపేటలో అవకాశం ఇవ్వాలి

2029లోనూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రాబోతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేటలో కాంగ్రెస్ గెలవాలని, ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యేను మంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. సిద్ధిపేటను 1984 నుంచి ఒకే కుటుంబం పాలిస్తోందని ఒక్కసారి ఇతరులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్‌లా తాము వ్యవహరించడం లేదని, నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు నిర్వాసితులను ఒప్పించాకే పనులు ప్రారంభించామని తెలిపారు.

"మూసీలో మీ మొసలి కన్నీరు ప్రజలు అర్థం చేసుకోవడం లేదనుకుంటున్నారా? అభివృద్ధి జరగకుండా అడ్డం పడుకుంటామంటే ఊరుకుంటామా? ముఖ్యమంత్రినై సిద్ధిపేటకు రాలేదా? 2029లో మళ్లీ గెలిచి సిద్ధిపేటకు వస్తామ"ని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో రాజకీయంగా తనకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. కానీ వారి నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ నిజాయితీ నిరూపించుకుంటున్నామని చెప్పారు. నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పనులు తాను ముఖ్యమంత్రి అయ్యాకే ప్రారంభమయ్యాయని చెప్పారు. నిధుల విషయంలో తానేమీ వివక్ష చూపడం లేదని స్పష్టం చేశారు.

కావాలంటే.. 2014 నుంచి 2023 వరకు కొడంగల్‌కు ఎన్ని నిధులు ఇచ్చారు? తామొచ్చాక ఈ ప్రాంతానికి ఎన్ని నిధులు ఇచ్చామో లెక్కలు తీద్దామని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. పేదల కోసం పని చేస్తాం తప్ప రాజకీయ నాయకుల కోసం తాము పని చేయబోమని చెప్పారు. తనకు వ్యవసాయం తెలుసని, చీడపురుగులకు ఏ మందు వేయాలో బాగా తెలుసునని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహా, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు.

## ఏపీ పరిశ్రమల చరిత్రలో

# కొత్త అధ్యాయం...

**మొదటిపేజీ తరువాయి**

అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఏర్పాటు చేయనున్న ఈ భారీ పరిశ్రమకు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్‌ను రెండు దశల్లో నిర్మించనున్నారు. పూర్తయిన తర్వాత ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని ఇది కలిగి ఉంటుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ ప్లాంట్‌కు అనుబంధంగా రూ.11,198 కోట్ల వ్యయంతో ఒక క్యాప్టివ్ పోర్టును కూడా నిర్మిస్తున్నారు. దీనివల్ల అదనంగా మరో 6 వేల మందికి ఉపాధి దొరకనుంది. ఏఎంఎన్ఎస్ ఇండియా రాకతో విశాఖ ఎకనమిక్ రీజియన్ ఒక ప్రధాన పారిశ్రామిక హబ్‌గా రూపాంతరం చెందనుండగా, జాతీయ, అంతర్జాతీయ ఉక్కు మార్కెట్‌లో ఈ సంస్థ కీలక పాత్ర పోషించనుంది.

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును వీలైనంత వేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోంది. ముఖ్యంగా, ప్లాంట్ నుంచి జాతీయ రహదారి-16కు అనుసంధానం చేసేందుకు నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులను శరవేగంగా చేపట్టింది. పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఇది స్పష్టం చేస్తోంది. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంలో ప్రభుత్వ నిబద్ధతకు ఈ చర్యలు అద్దం పడుతున్నాయి.

సోమవారం జరిగే ఈ చారిత్రక శంకుస్థాపన కార్యక్రమానికి ప్రభుత్వ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం నేరుగా రాజయ్యపేటకు చేరుకుంటారు. మధ్యాహ్నం 3:40 గంటలకు ప్లాంట్‌కు సంబంధించిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించి, ఏఎంఎన్ఎస్ ఇండియా స్టీల్ ప్లాంట్ మోడల్‌ను పరిశీలిస్తారు. అనంతరం కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరిస్తారు. సాయంత్రం 4:50 గంటలకు జరిగే సభలో సీఎం ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ నారాయణ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్, నిప్పన్ స్టీల్ ప్రతినిధులు హాజరవుతున్నారు.

# మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

**హైదరాబాద్ ,మార్చి 22 ప్రజావినికిడి**

తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి.ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 113 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు స్కిల్స్ వర్సిటీ కిందకు రానున్నాయి. దీని ఫలితంగా, ఇప్పటివరకు ఈ కాలేజీల సిలబస్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) రద్దు కానుంది. అదేవిధంగా, కార్మిక శాఖ పరిధిలోని 63 ప్రభుత్వ ఏటీసీలు, 219 ప్రైవేట్ ఐటీఐలు కూడా ఈ వర్సిటీ పరిధిలోకి చేరనున్నాయి. ఈ సమగ్ర మార్పుల్లో భాగంగా, ఇప్పటివరకు పరిశ్రమల శాఖ కింద ఉన్న స్కిల్స్ యూనివర్సిటీని ఇకపై ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తెలంగాణ విద్యా కమిషన్ అందించిన 'విద్యా విధానం-2026' సిఫార్సులకు అనుగుణంగా ఈ ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు, ఇంటర్మీడియట్ స్థాయిలోని ఒకేషనల్ కోర్సులు, విదేశాల్లో ఉపాధి కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టీఓఎమ్‌సీఓఎమ్) కూడా ఈ నూతన వ్యవస్థలో భాగం కానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా సిలబస్ రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.గత ఏడాది ఆగస్టులో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య (ృౄా) విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి దీనికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తుండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ వర్సిటీ కోసం, ఫ్యూచర్ సిటీలో 58 ఎకరాల్లో శాశ్వత ప్రాంగణాన్ని నిర్మిస్తున్నారు. ఈ అధికార బదిలీ, విలీన ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్పులతో తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది.

# ట్రంప్ అల్టిమేటం

**మార్చి 22 ప్రజావినికిడి**

హర్మూజ్ జలసంధిని అన్ని దేశాల నౌకల కోసం తెరిచే ఉంచామని, అయితే తమ శత్రు దేశాలకు చెందిన నౌకలను మాత్రం అనుమతించబోమని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 48 గంటల అల్టిమేటం నేపథ్యంలో టెహ్రాన్ ఈ కీలక ప్రకటన చేసింది. సమన్వయంతో ముందుకు వచ్చే ఇతర దేశాల నౌకలు సురక్షితంగా ప్రయాణించవచ్చని తెలిపింది.

అంతర్జాతీయ మారిటైమ్ ఆర్గనైజేషన్ (ఐఎంఓ)లో ఇరాన్ సీనియర్ ప్రతినిధి అలీ మౌసావి ఈ విషయాలను వెల్లడించారు. జలసంధిలో ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులకు అమెరికా, ఇజ్రాయెల్లే కారణమని ఆయన ఆరోపించారు. తాము దౌత్యానికే ప్రాధాన్యత ఇస్తామని, అయితే దురాక్రమణలను అడ్డుకోవడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. నావికుల భద్రత కోసం ఐఎంఓతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.మరోవైపు, 48 గంటల్లోగా హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవాలని, లేనిపక్షంలో ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రపంచంలోని మొత్తం చమురు రవాణాలో దాదాపు ఐదో వంతు ఈ జలసంధి నుంచే జరుగుతుంది. దీంతో ఇక్కడ ఎలాంటి అంతరాయం ఏర్పడినా అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

## ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో

# 10శాతం తల్లిదండ్రులకు..

**18 ఏండ్లలోపు పిల్లల డిజిటల్ మీడియాపై నియంత్రణ**

**విద్వేష ప్రసంగాల నిరోధానికి చట్టం -**

**సాధ్యాసాధ్యాలపై చర్చించనున్న మంత్రివర్గం**

**సీఎం రేవంత్ అధ్యక్షతన నేడు క్యాబినెట్**

**హైదరాబాద్ , మార్చి 22 ప్రజావినికిడి**



'దేశంలోను, రాష్ట్రంలోనూ కన్నతల్లిదండ్రులను పట్టించుకోని ఉదంతాలను చూస్తున్నాం.. అలా కన్నవారిని గాలికొదిలేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మా ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరించనుంది. వారి జీతాల్లోంచి ఎంతో కొంత తల్లిదండ్రుల ఖాతాల్లోకి జమయ్యే విధంగా విధానపరమైన నిర్ణయం తీసుకుంటాండ' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో చెప్పిన మాటలివి. ఆయన చెప్పిన ఈ అంశాన్ని సోమవారం నిర్వహించబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో సాయంత్రం 5 గంటలకు క్యాబినెట్ భేటీ కానుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లోంచి కనీసం 10 నుంచి 15 శాతం వరకు తల్లిదండ్రుల ఖాతాల్లో జమయ్యేలా విధానపరమైన నిర్ణయం తీసుకుంటే ఎలా ఉంటుందనే అంశంపై చర్చించనున్నారు.దీనికి మంత్రివర్గం ఆమోదముద్ర వేస్తేడ ఆ వెంటనే అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టనున్నారని సమాచారం. దీంతోపాటు 18 ఏండ్లలోపు పిల్లలను డిజిటల్ మీడియా నుంచి రక్షించేందుకు వీలుగా 'డిజిటల్ మీడియా నిరోధక, నియంత్రణ చట్టాన్ని' తీసుకురావాలనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. ఇందుకు సంబంధించి వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న పద్ధతులు, సాంకేతికాంశాలను పరిశీలించి విధి విధానాలు ఖరారు చేయటంపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. రాష్ట్రంలో 'మత విద్వేష ప్రసంగాల నియంత్రణ'కు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై కూడా క్యాబినెట్ సమాలోచనలు చేయనుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
సోమవారం 23 మార్చి 2026

## కుటుంబ కలహాలతో

# వివాహిత హత్య

**మృతురాలి రెండవ భర్త నర్సింలు హత్య చేసినట్లు అనుమానం**

**కేసు వివరాలను వెల్లడించిన పోలీసులు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఒక వ్యక్తితో వివాహం జరిగింది, ఇద్దరి మధ్య కుటుంబ కలహాలు మొదలయ్యాయి,ఇద్దరు విడిపోయారు.అనంతరం వేరొక వ్యక్తితో పరిచయం ప్రేమగా మారి అతని వివాహం చేసుకున్న అక్కడ కూడా ఏర్పడ్డ కుటుంబ కలహాలు హత్యకు దారితీసాయి.షాద్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్చ్ 22 2026వ తేదీ ఉదయం సుమారు 08:15 గంటలకు దేవునిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రంగారెడ్డిగూడెం గ్రామ నివాసి శ్రీమతి పోతుల కరుణమ్మ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తన రెండవ కుమార్తె శోభకు సుమారు 10 సంవత్సరాల క్రితం డి.రాజుతో అను వ్యక్తితో వివాహం జరిపించగా,వారికి ఏడు సంవత్సరాల వయసు గల మహేందర్ అనే కుమారుడు ఉన్నాడని,కుటుంబ కలహాలు కారణంగా,రాజు మరియు శోభ విడిపోయినారని,అదే సమయంలో కోయిల్‌కొండకు చెందిన నర్సింలు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి ఆ పరిచయం కాస్త ప్రేమగా మారి సుమారు 4 సంవత్సరాల క్రితం నరసింహ మరియు శోభ వివాహం చేసుకున్నారని వారిద్దరికీ మమత అనే రెండున్నర సంవత్సరాల ఒక పాప ఉందని,

ఇటీవలి కొన్ని నెలలుగా శోభ మరియు నర్సింలు మధ్య తరచూ వివాదాలు జరుగుతూ ఉండటంతో,శోభ తన పుట్టింటికి తిరిగి వచ్చిందని,ఈ సందర్భంలో నర్సింలు మద్యం సేవించి వచ్చి తరచూ గొడవలు చేసేవాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.అయితే మార్చి 21 2026 రోజున ఉదయం సుమారు 10:00 గంటలకు, నర్సింలు శోభకు ఫోన్ చేసి తన కుమారుడికి సైకిల్ ఇస్తానని చెప్పడంతో,శోభ తన కుమార్తె మమతతో కలిసి అతనిని కలవడానికి మహబూబ్నగర్ వెళ్లిందని,తదుపరి మార్చ్ 22 2026వ తేదీ ఉదయం సుమారు 6 గంటల 30 నిమిషాలకు దేవునిపల్లి గ్రామస్థుడు ఎరుకలి గోవిందు పొలం పనికి వెళ్తుండగా గ్రామ శివారులో దస్తయ్య పొలంలో శోభ శవమై కనిపించగా వెంటనే అట్టి సమాచారాన్ని శోభ వాళ్ళ అమ్మకి చెప్పగా వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా పోలీసు వారు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గుర్తించి దర్యాప్తు ప్రారంభించినారు.గ్రామ సర్పంచ్ తెలిపిన ప్రకారం,తేదీ 21.03.2026 సాయంత్రం సుమారు 16:35 గంటలకు,శోభ మరియు నర్సింలు తనకు ఫోన్ చేసి వారి కుమారుడి సైకిల్ గురించి అనే విషయం పై మాట్లాడినట్లు వెల్లడించారు.ఈ సంఘటనలో,

నర్సింలు,శోభ తలపై దాడి చేసి హత్య చేసినట్లు ఫిర్యాదురాలు వ్యక్తం చేస్తూ,ఇట్టి విషయంపై షాద్ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ కే సీతారాం కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేసినారు.సంఘటన స్థలాన్ని డిసిపి శిరీష,ఏసిపి లక్ష్మీనారాయణ సందర్శించారు.

## జంగమ్మగుట్ట మఠంలో ఘనంగా శివయోగి శివాచార్య మహాస్వామి జన్మదిన వేడుకలు

**పాల్గొన్న షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం**



**ప్రజావినికిడి ,(షాద్ నగర్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం జంగమ్మగుట్టలోని శ్రీ కోట బసలింగేశ్వర మఠంలో శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి 31వ జన్మదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మఠంలో ప్రత్యేక పూజలు,ఆశీర్వచనాలు నిర్వహించగా,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామీజీ ఆశీస్సులు పొందారు.షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ స్వామీజీకి శుభాకాంక్షలు తెలుపుతూ,వారి ఆధ్యాత్మిక సేవలు సమాజానికి మార్గదర్శకమని కొనియాడారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంతోష్ కుమార్, సదాశివపేట వీరశైవ సమాజం నాయకులు రాచప్పతో పాటు పలువురు భక్తులు,ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే.

**ఆలయ ఈఓ, సీఐ తో ఫోన్ లో మాట్లాడి దుండగులను కఠినంగా శిక్షించాల్సిందిగా కోరినబిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**ప్రజావినికిడి,(కేశంపేట్):** మండలంలోని వేములనర్వ గ్రామాంలో శ్రీ వేణుగోపాల స్వామీ దేవాలయంలో గ్రామ సర్పంచ్ భర్త చిన్న నర్సిములు,ఆలయ పూజారి వేణయ్య పంతులు గుప్త నిధుల కోసం కొంత మంది వ్యక్తులతో కలిసి తవ్వకాలు చేపట్టడం దుర్మార్గమైన చర్య అని బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.వేముల నర్వ గ్రామం గ్రామ యువకులు బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ని కలిసి అక్రమ తోవ్వకాలపై చర్చించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి గారు ఆలయ ఈఓతో,కేశంపేట్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తో ఫోన్ లో మాట్లాడి రాజకీయానికి తావు లేకుండా దుండుగులను కఠినంగా శిక్షించాలని అన్నారు.పవిత్రమైన ఆలయంలో ఇలాంటి అక్రమ తోవ్వకాలు జరిపి భక్తుల మనోభావాలు దెబ్బతీయ్యొద్దు అని అన్నారు.

# షాద్‌నగర్‌లో 'హ్యాపీ సండే' సందడి

**కమిషనర్,మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**





**ప్రజావినికిడి,(షాద్‌నగర్):** పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా "హ్యాపీ సండే" కార్యక్రమం మునిసిపల్ చైర్మన్ బస్వం అధ్యక్షతన మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా యోగా,కరాటే, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ఆకట్టుకున్నారు.యోగా గురువులు ఆరోగ్యంపై అవగాహన కల్పించగా,షాద్ నగర్ లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ విద్యార్థులు కరాటే బృందం తమ ప్రతిభతో అలరించింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,అధికారులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నృత్య కళాకారులు, మిమిక్రీ ఆర్టిస్టులు తమ ప్రదర్శనలతో సందడిని మరింత పెంచారు.కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ప్రజలు'హ్యాపీ సండే'ను ఆనందంగా, ఉత్సాహంగా గడిపారు.ప్రజలకు వినోదంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం విజయవంతమైందని షాద్‌నగర్ పురపాలక సంఘం కమిషనర్ సునీత రెడ్డి తెలిపారు.

## మార్చ్ 27నుండి 29 వరకు ప్లీనరీ సమావేశం




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** మార్చ్ 27నుండి 29వ తేదీలలో విజయవాడలో జరగనున్నఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ.జేయు) జాతీయ ప్లీనరీని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ లో బషీర్ బాగ్ ప్రెస్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూజే), మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఇండియా (ఎమ్ఈఎఫ్ఐ)లు సంయుక్తంగా "సోషల్ మీడియా ప్రభావం-మంచీ, చెడూ" అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు వక్తగా హాజరై ప్రముఖ వెబ్ సైట్ ది వైర్ వ్యవస్థాపక ఎడిటర్ ఎం.కె.వేణు విచ్చేసి ప్రసంగించారు.ఈ సదస్సుకు సీనియర్ పాత్రికేయులు సోమశేఖర్ అధ్యక్షత వహించగా,మెఫీ మేనేజింగ్ ట్రస్టీ, ఐజేయు మాజీ అధ్యక్షులు డి.అమర్ స్వాగతోపన్యాసం చేశారు. టీయూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.విరాహత్ అలీ, కే.రాంనారాయణ, ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ.మాజీద్, జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కే.శ్రీకాంత్ రెడ్డి,వి. యాదగిరిలతో పాటు పలువురు పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు హాజరయ్యారు.

# తెలుగుదేశం ఆవిర్భావంతోనే వెలుగు బీజం..

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు**

**ఎన్టీఆర్,చంద్రబాబులతోనే రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రగతి..**

**ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ముందుకు సాగుతాం..**

**మూసినది ప్రక్షాళన ఓ మంచి కార్యక్రమం,సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

తెలుగుదేశం ఆవిర్భావంతోనే వెలుగు బీజం పడిందని ఎన్టీఆర్, చంద్రబాబులతోనే రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రగతి పంచిందనీ తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో "బక్కని" మాట్లాడుతూ,ఈనెల 29వ తారీఖున జరగనున్న తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 1982లో 43 ఏళ్ల క్రితం ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీకి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. మహనీయుల ఆశయాలు దశాబ్దాలు గడుస్తున్నా నెరవేరకపోవడంతో ఆ బాధ్యతను తన భుజాన వేసుకొని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని వెల్లడించారు.సంపద అందరికీ అందాలు..ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదు.. అన్న ఉద్దేశంతో వస్తూనే రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి నిరుపేదల ఆకలి తీర్చారని గుర్తు చేశారు. తెలంగాణలో ఉన్న పేదరికాన్ని దృష్టిలో పెట్టుకొని అప్పటిదాకా ఉన్న పట్వారి,పటేల్ వ్యవస్థలను శాశ్వతంగా నిర్మూలించి మండల వ్యవస్థను తీసుకువచ్చారని అన్నారు.అలాగే ప్రతి ఒక్కరికి విద్య అందాల అన్న ఉద్దేశంతో గురుకులాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఆయన హయాంలో వెనకబడిన వర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఆయన అధికారంలోకి వచ్చాకనే తెలంగాణలో పాత పరిస్థితి మతవివాదాలు, రాయలసీమలో ఓటు హక్కు దుర్వినియోగం వంటివి దూరమయ్యాయి అని గుర్తు చేశారు.దేశంలో ఎవరైనా సరే పార్టీ మారాలంటే పదవిని వదులుకోవాలని సంస్కృతిని ఎన్టీ రామారావు తీసుకువచ్చారని గుర్తు చేశారు.జనతా వస్త్రాలు,పక్కా గృహాల నిర్మాణాల వంటి ఎన్నో కార్యక్రమాలకు తెలుగుదేశం ప్రాణం పోసిందని అన్నారు.ప్రస్తుతం ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఉందని అన్నారు.

### అన్న మార్గంలో బాబు..


అన్నగా అందరి ఆదరాభిమానాలు ఉన్న ఎన్టీఆర్ మార్గంలోనే చంద్రబాబు ముందుకు ప్రయాణం చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.జన్మభూమి కార్యక్రమం ద్వారా పాలకులే ప్రజల వద్దకు వచ్చేలా ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడ్డారన్నారుమధ్యాహ్న భోజనం ఏర్పాటు ద్వారా విద్యార్థుల ఆకలి తీర్చి చదువుల దిశగా వారిని విజయవంతంగా ముందుకు నడిపారని అన్నారు. సచివాలయంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫైళ్లను ప్రతి శాఖ కార్యాలయానికి వెళ్లి పరిష్కరించిన ఘనత చంద్రబాబు నాయుడు దేనిని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి ఇప్పటికీ తెలంగాణలో 1,75,000 సభ్యత్వం ఉందని,ఇందులో 50,000 పాత సభ్యులు ఉండగా మిగతావన్నీ యువకులు పార్టీలో చేరడం ద్వారా పెరిగాయని వెల్లడించారు.అటు ఎన్టీఆర్ ఆశయాలను,చంద్రబాబు ఆశయాలను తెలంగాణలో విజయవంతంగా ముందుకు నడిపేలా అంకితభావంతో కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై ప్రశంసలు

ప్రస్తుతం మూసి నదిగా పిలవబడుతున్న ఈ నది ఒకప్పుడు ముచుకుందా నది..ఈ నదిని ప్రక్షాళన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని,వ్యక్తిగతంగా ఈ విషయంలో ఆయనకు మద్దతు పలుకుతున్నానని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు. పార్టీ సిద్ధాంతాలు వేరైనా ఈ అభిప్రాయాలు ఎవరి ఉన్న తాను మాత్రం రేవంత్ రెడ్డిని ఈ విషయంలో సమర్థిస్తున్నానని మాజీ ఎమ్మెల్యే బక్కని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో నేతలు అన్మారి వెంకటయ్య,కుమార్ గౌడ్,గంధం ఆనంద్,అంజయ్య,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## జీడిమెట్లలో శ్రీ వెంకటేశ్వర,శివ, వీరాంజనేయ ఆలయ 22వ వార్షికోత్సవాలు..

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి**



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర, శివ,వీరాంజనేయ ఆలయ 22వ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలునిర్వహించి, నియోజకవర్గప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్,డా.అవిజే జేమ్స్,బేకు శ్రీనివాస్,సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, పండరి రావు, ప్రవీణ్ ముదిరాజ్ శ్రీనివాస్,సుజాత యాదవ్,జ్యోతి, తదితరులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వేముల నర్వ గుప్తనిధుల కేసులో సంచలన మలుపు..




## పది లక్షల 'ఆఫర్'తో నోరు నొక్కే ప్రయత్నం..!

**డబ్బులు ఇస్తామంటున్నారంటే.. నిధులు దొరికినట్లేనా..?**

**సర్పంచ్ భర్త,పంతులు తీరుపై గ్రామస్తుల ఆగ్రహం..**

**తప్పు చేయకపోతే సెటిల్మెంట్లు ఎందుకు..? నిలదీస్తున్న ఊరి జనం..**

**అధికారుల మౌనం.. ఎమ్మెల్యేకు ఫిర్యాదు..**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం వేముల నర్వ గ్రామంలోని చారిత్రక వేణుగోపాల స్వామి ఆలయంలో జరిగిన గుప్తనిధుల తవ్వకాల వ్యవహారం ఇప్పుడు మరో సంచలన మలుపు తీసుకుంది. అక్రమంగా తవ్వకాలు జరిపి దొరికిపోయిన నిందితులు, ఇప్పుడు కేసును అణచివేయడానికి 'నోట్ల కట్టలు' ఎరవేస్తుండటం గ్రామంలో తీవ్ర కలకలం రేపుతోంది.

### తప్పు ఒప్పుకున్నట్లేనా? రూ.10 లక్షల ఆఫర్ వెనుక మతలబు ఏంటి?

ఆలయంలో తవ్వకాలు జరిపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచ్ భర్త అలాగే స్థానిక పంతులు ఇప్పుడు గ్రామస్తుల కాళ్ల బేరానికి వస్తున్నట్లు సమాచారం. పోలీసు కేసును ఉపసంహరించుకోవాలని,ఎవరికీ తెలియకుండా సెటిల్ చేసుకుందామని,ఇందుకోసం రూ. 10 లక్షలు ఇస్తామని గ్రామస్తులకు ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది.దీంతో గ్రామస్తుల అనుమానాలు మరింత బలపడ్డాయి. "నిజంగా అక్కడ ఏమీ దొరకకపోతే,వీళ్ళు పది లక్షలు ఇవ్వడానికి ఎందుకు ముందుకు వస్తున్నారు?" అని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.ఆలయంలో విలువైన నిధులు దొరికాయని, అందుకే ఆ విషయాన్ని తొక్కిపెట్టేందుకు ఈ భారీ ఆఫర్ ఇస్తున్నారని ఊరి జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### సర్పంచ్ భర్త 'అధికార' దర్పం.. పంతుల 'మాయాజాలం'

గ్రామ ప్రథమ పౌరురాలి భర్త హోదాలో ఉండి ఆలయాన్ని కాపాడాల్సింది పోయి,గుప్తనిధుల కోసం తవ్వకాలు జరపడంపై ప్రజలు మండిపడుతున్నారు.హైదరాబాద్ నుండి రహస్యంగా వ్యక్తులను పిలిపించి,పంతుల సలహాలతో దైవ కార్యమనే ముసుగులో ఈ దోపిడీకి తెరలేపారని ఆరోపణలు వస్తున్నాయి.గ్రామ పెద్దలకు,వార్డు మెంబర్లకు కనీస సమాచారం లేకుండా,దేవాదాయ శాఖ అనుమతులు లేకుండా ఇదంతా సాగించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని స్పష్టమవుతోంది.

### అధికారులు ఏం చేస్తున్నారు.?

దేవాదాయ శాఖ (ఈఓ) మౌనం వెనుక ఉన్న రహస్యం ఏంటని ప్రజలు నిలదీస్తున్నారు. ఇంత బహిరంగంగా సెటిల్మెంట్లు జరుగుతున్నా,పది లక్షల ఆఫర్లు ఇస్తున్నా అధికారులు కదలకపోవడం వెనుక లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### తేలాల్సిన నిజాలు:-

ఆలయ గర్భాలయంలో తవ్విన గుంతల్లో ఏం దొరికింది.?
దొరికిన నిధులను ఎక్కడికి తరలించారు.?
కేసును నీరుగార్చడానికి ప్రయత్నిస్తున్న సర్పంచ్ భర్తపై కఠిన చర్యలు తీసుకుంటారా?
"మా దేవుడి సొత్తును దోచుకుని, ఇప్పుడు మాకే డబ్బులు ఆశజూపి నోరు నొక్కాలని చూస్తే ఊరుకోం" అని వేముల నర్వ గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని,సర్పంచ్ భర్త అదేవిదంగా పంతులపై పకడ్బందీగా విచారణ జరిపి, వాస్తవాలను బయటపెట్టాలని గ్రామం ముక్తకంఠంతో కోరుతోంది.

### అధికారుల మౌనం.. ఎమ్మెల్యేకు ఫిర్యాదు

దేవాదాయ శాఖ (ఈఓ) వ్యవహారశైలిపై కూడా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఆలయంలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయా అన్న సందేహాలను వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే హామీతోనైనా ఉన్నతాధికారులు కదిలి,సర్పంచ్ భర్త అలాగే పంతులపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి,వాస్తవాలను బయటపెట్టాలని వేముల నర్వ గ్రామం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తోంది.





# నిర్దవెల్లి గ్రామంలో ఘనంగా ఈద్ మిలాబ్

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న:కాంగ్రెస్ సీనియర్ నేత ఇబ్రహీం..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన ఎండి సిరాజుద్దీన్ స్వగృహంలో ఈద్ మిలాబ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు హాజరయ్యారు.సిరాజుద్దీన్ ఏర్పాటు చేసిన ఆత్మీయ ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు గ్రామ నాయకులు స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ, రంజాన్ పండుగ సామరస్యానికి, సోదరత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రజా ప్రతినిధులకు నాయకులకు సిరాజుద్దీన్ పూలమాల శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్, వార్డు సభ్యులు నాగరాజు,రమేష్, చంద్రయ్య, చెన్నయ్య,మల్లయ్య , మోహిజ్,జంగేష్ మైనార్టీ నాయకులు ఇబ్రాహీం,మక్బూల్ జబ్బార్ ఖాన్,నసీరుద్దీన్,అజీజ్ ఖాన్,నాయకులు వెంకటయ్య, సురేందర్,తోట వెంకటేష్, ఉమాపతి,జంగయ్య,శేఖర్ , శ్రీశైలం,ముత్యాలు, రవి,శ్రీను, ఖాజాపాషా, అలీం, బద్రుదీన్, నసీర్,వాజీద్,గఫ్ఫార్,సాదిక్, షోకత్, అజహార్, ఫిరోజ్,షాకర్, మజహార్, గయజ్,అఫ్రోజ్, ఖలీల్, ఇబ్రాహీం, సాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిణయ ఆరోగ్య కేంద్రంను ప్రారంభించిన మంత్రి దామోదర



**ప్రజావినికిడి, (బంజారాహిల్స్):**
120 ఏళ్ల అపూర్వ వైద్య వారసత్వాన్ని కలిగిన ఆర్య వైద్యశాల, కొట్టక్కల్ హైదరాబాద్లో తన ఆధునిక ఆరోగ్య విభాగం "త్రిణయ ఆరోగ్య–చికిత్స కేంద్రం"ను బంజారా హిల్స్లోని హుడా రెసిడెన్షియల్ కాంప్లెక్స్లో ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర రాజనరసింహ, జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారత దేశంలో ఆయుర్వేదానికి ఎంతో ప్రాచుర్యం ఉందని అన్నారు. నాడు పూర్వీకులు ఆయుర్వేద విధానాన్నే ఆవలంబించేదని గుర్తు చేశారు. నేడు ఈ ఆస్పత్రి ద్వారా ఆయుర్వేద చికిత్సను అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఈ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.చర్మం, కేశ సంరక్షణలో కూడా ప్రామాణిక ఆయుర్వేద చికిత్సలు అందించడం ఈ కేంద్రం ప్రత్యేకత అని సంప్రదాయం, శాస్త్రీయ విధానం, ఆధునిక సదుపాయాల సమ్మేళనంతో పట్టణ ప్రజలకు సమగ్ర ఆరోగ్య పరిష్కారాలను అందించడమే ప్రధాన ఉద్దేశమని మేనేజింగ్ ట్రస్టీ డా.పి.ఎం. వారియర్ తెలిపారు. హైదరాబాద్లో త్రిణయ కేంద్రం ప్రారంభం ద్వారా ఆయుర్వేద సంప్రదాయాన్ని మరింత విస్తరించి, సమకాలీన అవసరాలకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ఆయుర్వేదం వైద్యశాల మరో ముందడుగు వేసిందన్నారు. త్రిణయ అనగా సంప్రదాయం, శాస్త్రం,ఆధునికత కలయికతో సంపూర్ణ ఆరోగ్యానికి కొత్త దిశా మార్గదర్శకమని అన్నారు. ఆర్య వైద్యశాల మేనేజింగ్ ట్రస్టీ డా. పి.ఎం.వారియర్, ప్రధాన కార్యనిర్వాహక అధికారి కె. హరికుమార్,డా. కె.మురళీధరన్, ఆయుర్వేద ఆసుపత్రి పరిశోధనా కేంద్రం సూపరింటెండెంట్ మనోహర్ బండ్ల, వై యు పి రైట్కేర్ ప్రతినిధి పి.ఎస్. వరప్రసాద్ పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికార సమితి జీడిమెట్ల కమిటీ బాలినే లలిత ఆధ్వర్యంలో బస్తిబాట కార్యక్రమం..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పరిధిలో బిసి రాజ్యాధికార సమితి స్థానిక నాయకురాలు ఐఎన్టియుసి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలినే లలిత ఆధ్వర్యంలో బస్తిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా బాలినే లలిత వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా జీడిమెట్ల బస్తిబాట కమిటీని అధికారికంగా ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్ర స్థాయి ఇన్చార్జిలను కూడా నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సమస్యగా ఉద్యమిస్తేనే సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని స్థానికంగా ప్రజల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా బీసీ రాజ్యాధికార సమితి ముందుకు వెళుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని ప్రజలు




ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్య పింఛన్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు,ఆరోగ్య సదుపా,కరెంటు సమస్యలు, ఖాళీలలో రోడ్ల పరిస్థితి,రేషన్ కార్డులు వంటి అంశాలపై ప్రజలు తమ అభ్యర్థనను తెలియజేశారు. నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళు పరిష్కారం సాధించే దిశగా కమిటీకి సూచనలు అలాగే మార్గ దర్శకాలు ఇవ్వడం జరిగింది.బీసీలపై చిన్నచూపు చూస్తుహక్కులను కాల రాస్తున్న ప్రభుత్వాలకుతగిన బుద్ధి చెప్పాలని.హక్కుల సాధనకై ప్రతి ఒక్కరు



సమిష్టిగా ఉద్యమించాలని అప్పుడే మనకు సమాజంలో నిజమైన గౌరవం దక్కుతుందని సూచించారు. బిసి రాజ్యాధికారం సమితి కమిటీ తో త్వరలోనే ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అచ్చి సీత అచ్చమ్మ,నందిని, సరస్వతి, శారదమ్మ,మోహన్ రావు రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం..

## కొలన్ హన్మంత్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, 128 డివిజన్ చింతల్ పరిధికి చెందిన చంద్రనగర్ వాసులు పి. నాగేష్,బి.అశోక్ గౌడ్,అలాగే మల్లంపేట్కు చెందిన సి.అంజు అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించారు.వారి విజ్ఞప్తికి వెంటనే స్పందించిన హన్మంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సీఎం సహాయనిధి ఎల్ఓసి ద్వారా సి. అంజుకు రూ. 2,75,000, సీఎంఆర్ఎఫ్ ద్వారా పి. నాగేష్కు రూ. 60,000,బి.అశోక్ గౌడ్కు రూ. 22,500 ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.ఈ మంజూరు పత్రాలను ఆదివారం బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. అవిజే జేమ్స్, బండి శ్యామ్ గౌడ్, సిద్దనోల సంజీవ రెడ్డి, పండరి రావు, మైసిగారి శ్రీనివాస్, కప్ప సుబ్బా రెడ్డి, గణేష్,కొలన్ జీవన్ రెడ్డి, నరేందర్ రెడ్డి,బల్ రెడ్డి, అక్కినబోయిన సాధు యాదవ్, భాస్కర్ రెడ్డి, అదిరెడ్డి,శ్రీనివాస్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అంటే బోగస్ రాష్ట్ర సమితి



షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" - డ్రగ్స్ దందాకు కేరాఫ్ బిఆర్ఎస్

నాడు ప్రజల చెవిలో పువ్వులు..వినేవాడు నేతల చెవిలో పువ్వులు..

పదేళ్లపాటు ప్రజల చెవిలో పెట్టిన పువ్వులు సరిపోలేదా..?

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సెటైర్లు..

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును చూసి సిగ్గుపడుతున్నా..

అసెంబ్లీలో అచ్చొచ్చిన ఆంబోతుల్లా.. కావ్ కావ్ మనే కాకుల్లా అరుస్తున్నారు..

జైలు ఊచలు లెక్కపెట్టే రోజు దగ్గర్లోనే ఉంది..

తప్పులు చేశారు.. అప్పులు చేశారు.. అందుకే ఈ దుస్థితి..

అంకెల గారడి కాదు.. ఆచరణకు సాధ్యమైన బడ్జెట్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** బిఆర్ఎస్ హయాంలో చేసినట్లు ఎక్కడ అంకెలగారడీ చేయలేదు.. విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశాం.. అన్ని రంగాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ను ప్రజాప్రయోజనకరంగా తీర్చిదిద్దాం..అయినా సిగ్గు తప్పి చెవిలో పువ్వులు పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు తిరుగుతున్నారు..పదేళ్ల పాటు ప్రజల చెవిలో పువ్వులు పెట్టారు..ఇప్పుడు తమ చెవుల్లో పెట్టుకొని తిరుగుతున్నారు.అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల తీరుపై సెటైర్లు వేశారు.షాద్ నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ,

బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే సిగ్గేస్తుందని అన్నారు. అసెంబ్లీలో బిల్లా రంగ అనబడే కేటీఆర్,హరీష్ రావుల తీరులు చూసి కొత్త ఎమ్మెల్యేలమైన తాము కూడా సిగ్గుపడుతున్నామని విమర్శించారు.

తప్పులు..అప్పులు చేసి ప్రజలను పూర్తిస్థాయిలో అగాధంలోకి నెట్టిన చరిత్ర ఆ పార్టీదని అన్నారు.వాళ్లు చేసిన పొరపాట్లను ఒక్కొక్కటిగా సవరించుకుంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనను ముందుకు తీసుకువెళు తుందని అన్నారు. బీఆర్ఎస్ అంటేనే "బోకస్ రాష్ట్ర సమితి" అని ఆయన విమర్శించారు.

మొగుడిని కొట్టి మొలసాలకు ఎక్కినట్లు వీళ్ళను చూస్తే నవ్వు వస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అట్టడుగు వర్గాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.ప్రజాస్వామ్య బద్ధంగా రాజ్యాంగానికి లోబడి పని చేస్తుంటే ప్రతిపక్షాలు అవాక్కులు చవాకులు పేలుతున్నారని విడ్డూరంగా ఉందన్నారు.విద్యా,వైద్యం అత్యంత ఖరీదైనదిగా మారిన తరుణంలో ప్రక్షాళన కోసం సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారని అన్నారు.ఏకీకృత పాఠశాలలు,మెస్ చార్జీల పెంపకం,మధ్యాహ్న భోజనం,ఐఐటి,పాలిటెక్నిక్ కళాశాలల మంజూరులు ఇందులో భాగమని అన్నారు.చిన్నపిల్లలకు కూడా పౌష్టికాహారం అందాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుంది అన్నారు.10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని అత్యంత దరిద్రంగా మార్చి 8.50 లక్షల కోట్ల అప్పులు గత ప్రభుత్వం చేసిందని,దానికి నెలకు 50 కోట్ల చొప్పున మిత్తీ చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు ఒక వర్గం మాత్రమే ఆధిపత్యం చెలాయిచిందని అన్నారు.

### డ్రగ్స్ రాజ్యాన్ని సృష్టించారు..

గతంలో బంగారు తెలంగాణను తీసుకువస్తామని హామీ ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు డ్రగ్స్ సామ్రాజ్యాన్ని సృష్టించారని, యువత జీవితాలను నాశనం చేశారని ఆరోపించారు.ఆ పార్టీలోని అత్యంత కీలక నేత దీనికి నాయకత్వం వహించడం సిగ్గుచేటని అన్నారు.ఈ రోజున కూడా ఆ పార్టీకి చెందిన నాయకులు డ్రగ్స్ విషయంలో పట్టుబడుతున్నారని గుర్తు చేశారు.ప్రస్తుతం పాలన మీద మాత్రమే ప్రభుత్వం దృష్టి పెట్టిందని, ఇలాంటి దందాలు చేసే నాయకులకు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రగ్స్ తో సమాజాన్ని నాశనం చేయడమే కాకుండా మట్టి, ఇసుక,భూమి, మైనింగ్..ఇలా అన్నింటిని దోచుకున్నారని ధ్వజమెత్తారు. వీరు సృష్టించిన డ్రగ్స్ కల్చర్ ఇప్పటికీ కొనసాగుతుండడం దురదృష్టకరమని అన్నారు. ఎవరు ఏమి విమర్శించిన ప్రభుత్వం మాత్రం ప్రజల కోసమే పని చేస్తుందని,ప్రస్తుతం రైతు భరోసా,రైతు బీమా కార్యక్రమాల ద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతుందని వెల్లడించారు. అంతకుముందు గిరిజన నేత పి. రఘునాయక్ మీడియాతో మాట్లాడారు.

కాంగ్రెస్ నేతలు చల్లా శ్రీకాంత్ రెడ్డి,కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి,గిరిజన నేత రఘునాయక్, బాలరాజు గౌడ్,కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం,కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,కొత్తూరు పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,ఆగిరూ రవికుమార్ గుప్తా,మాజీ ఎంపీటీసీ కుమార్ గౌడ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# వర్టెక్స్ 33 వెస్ట్‌లో అద్భుతమైన అవకాశం

## ఆఫర్ ఏప్రిల్ 15 వరకు



**ప్రజావినికిడి, (గచ్చీబౌలి):**
పశ్చిమ కారిడార్‌లో గృహ కొనుగోలుదారులకు ప్రస్తుతం అరుదైన అవకాశంగా మారింది వర్టెక్స్ 33 వెస్ట్ ప్రాజెక్ట్. వేగంగా అభివృద్ధి చెందుతున్న నల్లగండ్లగచ్చిబౌలి ప్రాంతంలో ఉన్న ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పురోగతి అదేవిదంగా ఆర్థిక సౌలభ్యం రెండింటినీ సమన్వయం చేస్తూ కొనుగోలుదారుల దృష్టిని ఆకర్షిస్తోంది.ప్రస్తుత కాలంలో గృహ కొనుగోలు నిర్ణయం తీసుకునే ముందు ఆర్థిక ప్రణాళికతో పాటు ప్రాజెక్ట్ నమ్మకాన్ని కూడా పరిశీలించే పరిస్థితుల్లో,ఈ ప్రాజెక్ట్ ఒక ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. జనవరి 2027 వరకు ఈఎంఐ హాలిడే అందించడంద్వారాకొనుగోలుదారులు ఇప్పుడే ఇంటిని బుక్ చేసుకుని, నిర్మాణ దశలో ఈఎంఐ భారం లేకుండా ముందుకు సాగేందుకు అవకాశం కల్పిస్తోంది.ఈ ఆఫర్ ఏప్రిల్ 15, 2026 వరకు మాత్రమే చెల్లుబాటు కావడంతో, కొనుగోలుదారులు తమ ఆర్థిక ప్రణాళికను సౌకర్యంగా నిర్వహించుకునే సమయం పొందుతారు.నిర్మాణ పురోగతి ముందంజలోప్రాజెక్ట్ విశ్వసనీయతను పెంచుతున్న ముఖ్య అంశం నిర్మాణ వేగం. 2023 ఆగస్టులో అన్ని అనుమతులు పొందిన ఈ ప్రాజెక్ట్, 2024 జనవరిలో ఫౌండేషన్ పనులు ప్రారంభించింది. తక్కువ సమయంలోనే రెండు టవర్స్ 33 అంతస్తుల నిర్మాణాన్ని పూర్తి చేయడం ప్రణాళిక మరియు అమలు సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది.

ప్రస్తుతం ఇంటీరియర్ పనులు,ఫసాడ్ ట్రీట్మెంట్,బిల్డింగ్ సర్వీసెస్ పనులు సమాంతరంగా కొనసాగుతున్నాయి.పోడియం నిర్మాణం ఇప్పటికే కనిపించడం ప్రాజెక్ట్ వేగాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.పోడియం లైఫ్‌స్టైల్ కాన్సెప్ట్

ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకతలలో ఒకటి పూర్తి స్థాయి పోడియం కాన్సెప్ట్. నల్లగండ్లగచ్చిబౌలి ప్రాంతంలో ఇది అరుదుగా కనిపించే సదుపాయం. ఎలివేటెడ్ పోడియం ద్వారా ట్రాఫిక్ రహిత వాతావరణం ఏర్పడి, నివాసితులకు భద్రతతో పాటు మెరుగైన జీవన ప్రమాణాలు అందిస్తుంది.విశాలత అలాగే ప్రైవసీకి ప్రాధాన్యంకేవలం రెండు టవర్స్‌తో లో డెన్సిటీ ప్లానింగ్ చేయడం ద్వారా విశాలమైన జీవన స్థలాన్ని అందిస్తోంది.ప్రతి అపార్ట్‌మెంట్‌లో మూడు బాల్కనీలు ఉండేలా డిజైన్ చేయడం వల్ల గాలి,వెలుతురు సమృద్ధిగా అందుతుంది.గ్లాస్ రైలింగ్స్‌తో ఆధునిక లుక్‌ను కూడా కల్పించారు.భద్రత కోసం బయోమెట్రిక్ లాక్స్, ఇంటీరియర్స్‌లో పెద్ద టైల్స్ వంటి ఫీచర్లు వినియోగదారుల సౌకర్యాన్నిపెంచుతాయి.నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ అపార్ట్‌మెంట్స్‌లో ఆల్ ఇంటర్నేషనల్ బ్రాండ్స్‌కు చెందిన ఫిట్టింగ్స్ వినియోగించడం ద్వారా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. అందమైన డిజైన్‌తో పాటు దీర్ఘకాలిక ఉపయోగం, తక్కువ నిర్వహణ అవసరం ఉండేలా స్పెసిఫికేషన్స్ రూపొందించారు.అభివృద్ధి దిశగా ముందుకునల్లగండ్లగచ్చిబౌలి ప్రాంతంలో సుమారు 43 ఎకరాల్లో అభివృద్ధి జరుగుతున్న ప్రాజెక్ట్‌లు ఉండటం డెవలపర్ యొక్క దీర్ఘకాల దృష్టిని తెలియజేస్తోంది. ఐటి హబ్‌లకు సమీపంలో ఉండటం వల్ల ఈ ప్రాంతానికి భవిష్యత్‌లో మరింత డిమాండ్ పెరగనుంది.అద్భుతమైన అవకాశంనిర్మాణం వేగంగా కొనసాగుతుండటం,జనవరి 2027 వరకు ఈ ఎం ఐ హాలిడే వంటి సౌకర్యం కలగడం వల్ల ప్రస్తుత సమయం కొనుగోలుదారులకు అనుకూలంగా మారింది.అయితే ఈ ఆఫర్ ఏప్రిల్ 15 వరకు మాత్రమేఅందుబాటులో ఉండటంతో, ఇది ఒక పరిమిత కాల వ్యూహాత్మక అవకాశం అని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో నమ్మకం, పారదర్శకత, సమయానికి నిర్మాణం ముఖ్యమైన అంశాలుగా మారిన నేపథ్యంలో,వర్టెక్స్ 33 వెస్ట్ ప్రాజెక్ట్ ఈమూడుఅంశాలనుసమన్వయంచేస్తూగృహకొనుగోలుదారులకు ఆకర్షణీయ ఎంపికగా నిలుస్తోంది.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి : బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన మినీ కమ్యూనిటీ హాల్ మరియు స్వాగత తోరణ నిర్మాణ పనులకు బిఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధికి, ప్రజల సామాజిక కార్యక్రమాలకు కమ్యూనిటీ హాళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.సొసైటీ సభ్యులు సమిష్టిగా ముందుకు వచ్చి ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు,మాజీ కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్,గోపాల్ రెడ్డి,జక్కుల శ్రీనివాస్,మాదాస్ వెంకటేష్ అనంతస్వామి, శంకర్ నాయక్, నాగరాజు, సుధాకర్ రెడ్డి,భరత్,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రెసిడెంట్ ఎండి అంజాద్ షాహిన్ వైస్ ప్రెసిడెంట్ టీవీ సత్యనారాయణ సెక్రటరీ పండరీ ట్రెజరర్ వికాస్ కుమార్,డైరెక్టర్లు తులసి దాస్, కళావతి,దివ్య జ్యోతి,అనంత రాములు, శ్రీశైలం మురళి గౌడ్, మల్లేశం, సూర్యప్రకాష్, పి.ఏ.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యత

## చుక్క చుక్క నీరు కలిస్తేనే సముద్రం.. -వనస్థలిపురం నూతన సీఐ రవిబాబు..

**ప్రజావినికిడి, (ఎల్బీనగర్): మార్చి 22,**
ప్రపంచ పిచ్చుకల దినోత్సవంను పురస్కరించుకుని జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ భావన శ్రీనివాస్ సభాధ్యక్షతన ఈరోజు శ్రీ వెంకటేశ్వర వీకర్ సెక్షన్ కాలనీ గణేష్ మండపం వేదికగా నిర్వహించిన కృత్రిమ పిచ్చుకల గూళ్లు,విత్తనాలు మరియు నీటి మూకుడులు,వస్త్ర సంచులు,తులసి మొక్కల ఉచిత పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమం పలువురకు స్ఫూర్తిదాయకమని వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవిబాబు కొనియాడారు.ఈ కార్యక్రమానికి ఎస్ఐ రవి నాయక్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పర్యావరణ స్పృహ ప్రకృతిని కాపాడుకోవడంలో భావన శ్రీనివాస్ గారి కృషి అభినందనీయం. వేసవిలో పక్షులకు గూళ్లు, మట్టి పాత్రలలో నీటిని ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. మట్టిని గుల్లగా చేసి నేలను సారవంతం చేయడంలో వానపాములది ప్రధాన పాత్ర అని కృత్రిమ ఎరువులు, పురుగుమందులు వాడటం వలన అవి చనిపోవడంతో పాటు మట్టి శాశ్వతంగా జీవం కోల్పోయే ప్రమాదంలో పడుతున్నామని సి ఐ అన్నారు. అలాగే భూమిపై ప్రతి జీవి పుట్టుకలో ఏదో పరమార్థం ఉంటుందని, కీటకాలనుండి పంటలు రక్షించటంలో పిచ్చుకలు తమ పాత్ర పోషిస్తాయని అన్నారు.ప్రకృతి సమతుల్యతను కాపాడుకుంటూ చేసే పారిశ్రామిక అభివృద్ధి అన్ని విధాలా శ్రేయస్కరం అన్నారు. ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వాడకాన్ని వీడి పర్యావరణహిత అలాగే తిరిగి వాడుకునే వస్తువులను ప్రోత్సహించాలన్నారు.



మనిషి మనుగడ జీవ వైవిధ్యంతో ముడిపడి ఉందని, పక్షులను కాపాడుకోవాల్సిన అవసరం మనిషికి ఉందని అన్నారు. భద్రతపై సూచనలు: కాలనీలలో దొంగతనాల నివారణకు సి.సి. కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరం,ప్రతి సీసీ కెమేరా ప్రతి క్షణం మనల్ని కాపాడే ఒక సెక్యూరిటీ గార్డ్ అని,విపరీతంగా ధర పెరిగిన బంగారం విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,ఇంట్లో ఉన్నా బయటకు వెళ్లినా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.పౌర విధులు తెలుసుకోకుండా, సామాజిక బాధ్యత తీసుకోకుండా ఆపద సమయంలో నన్ను రక్షించాలనడం ఎంతవరకు సమంజసం అన్నారు.

స్థానిక పరిష్కారాలు: చిన్న చిన్న సమస్యలను సాగదీయకుండా స్థానికంగానే పరిష్కరించుకోవాలి. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించడానికి వెనుకాడకూడదు అని సిఐ అన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తత:సైబర్ నేరాలు అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్నాయని, మోసపోయిన తర్వాత డబ్బు రికవరీ చేయడం కష్టమని ముందు జాగ్రతతో ఉండటం ద్వారా వాటినుండి తప్పించుకోవచ్చు




అని సీఐ హెచ్చరించారు. 1930 హెల్ప్‌లైన్: ఎస్ఐ రవి నాయక్ గారు మాట్లాడుతూ.. సైబర్ మోసానికి గురైన వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చేలోపే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయడం ద్వారా పోగొట్టుకున్న సొమ్మును ఫ్రీజ్ చేసే అవకాశం ఉంటుందని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,అది కేవలం ఒక నిబంధన మాత్రమే కాదని,మీ అలాగే మీ మీద ఆధారపడిన మీ కుటుంబ భద్రతకు శ్రీరామరక్ష అని ఎస్ఐ రవి నాయక్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కు నామరూపాల్లేకుండా చేస్తాం : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసమని.. రాష్ట్రంలో ఆ పార్టీ బరితెగించిందని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బీసీ వర్గాలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం తప్ప చేసిందదేమీ లేదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీల ఓట్లతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అయినప్పటికీ బడ్జెట్‌లో వృత్తి కులాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.

బీసీల్లో ఎక్కువ మంది వృత్తి కులాలపై ఆధారపడి బతుకుతున్నారని తెలిపారు. ఏటా బీసీలకు 20 వేల కోట్ల బడ్జెట్ అన్నారని.. ఇప్పటివరకు రూ.5 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని ఆరోపించారు. ముదిరాజ్‌లను బీసీ ఏలో చేరుస్తామని చెప్పారని.. ఇప్పటివరకు ఏమైందో తెలియదన్నారు. బీసీలకు ఆత్మ గౌరవ భవనాలకు రూ.10 వేల కోట్ల విలువైన స్థలాలు కేసీఆర్ కేటాయించారని తెలిపారు.

ఈ ప్రభుత్వంలో విద్య, ఉద్యోగాల్లో బీసీల ప్రస్తావన లేదని.. ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, నిధుల ఊసే లేకుండా పోయిందని అన్నారు. బీసీలకు కనీసం నామినేటెడ్ పదవులు సైతం ఇవ్వడం లేదన్నారు. బీసీ సబ్ ప్లాన్ ఎక్కడికి పోయిందని నిలదీశారు. ప్రజలను నట్టేట ముంచడంలో కాంగ్రెస్ పార్టీ దేశానికి రోల్ మోడల్ అని విమర్శించారు. ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళనలు ఎవరికి కావాలని.. వీటితో బీసీలకు న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని బీసీ సమాజం క్షమించదని.. భవిష్యత్తులో నామరూపాలు లేకుండా చేస్తారని హెచ్చరించారు.

# ఈనెల 25న కాంగ్రెస్ కు రాజీనామా చేస్తా: జీవన్ రెడ్డి



**హైదరాబాద్:** అవమానాలు భరిస్తూ కాంగ్రెస్‌లో పార్టీలో కొనసాగలేనని జగిత్యాల కార్యకర్తలకు సీనియర్ నేత టి. జీవన్‌రెడ్డి లేఖ రాశారు. ఈ నెల 25న కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తానని అందులో రాసుకొచ్చారు. గత 20 నెలలుగా పార్టీలో మానసిక క్షోభకు గురవుతున్నానని తెలిపారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశమై, అందరి సలహాలు, సూచనలతో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని లేఖలో వెల్లడించారు. 'నా రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, మార్గదర్శనం కావాలి' అని కార్యకర్తలను కోరారు.

## కేంద్ర ప్రభుత్వ నిదులతో మండలంలో సిసి రోడ్ల నిర్మాణం

**బీజేపీ వాజేడు మండల కమిటీ**



**వాజేడు మార్చి 23,ప్రజావినికిడి**కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎన్ఆర్ఈజిఎస్, నిధులతో నూతన సిసి రోడ్లు ప్రారంభించిన ఏడుజర్లపల్లి సర్పంచ్ అట్ట మమత ఆదివారం ఏడుజర్లపల్లి గ్రామ పంచాయతీలోని ముత్తారం కాలనీ లో కేంద్రం ప్రవేశపెట్టిన ఎంఎన్ఆర్ఈజిఎస్, పథకం కింద మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బిజెపి నాయకులు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కందుల రామ్ కిషోర్ మాట్లాడుతూ వాజేడు మండలంలో కేంద్ర గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఎంఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద సుమారుగా 90 రోడ్లు 3 కోట్ల 55 లక్షలు మంజూరు చేయడం జరిగిందని వాజేడు మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచులందరూ నాణ్యమైన రోడ్లు నిర్మాణం చేసి గ్రామపంచాయతీ అభివృద్ధిని మెరుగుపరచాలని మాట్లాడడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు జిల్లా కౌన్సిల్ మెంబర్ సాగి సీతారామరాజు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## యోనెక్స్ సన్‌రైజ్ 48వ ఇండియన్ మాస్టర్స్ నేషనల్స్‌లో సింగిల్స్, డబుల్స్‌లో మెయిన్ డ్రాలోకి వేణు ముప్పాల ప్రవేశం

**ప్రజావినికిడి,(హైదరాబాద్): మార్చి22,**
జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారుడు వేణు ముప్పాల యోనెక్స్ సన్‌రైజ్ 48వ ఇండియన్ మాస్టర్స్ నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ 2025-26లో పురుషుల సింగిల్స్ మరియు డబుల్స్ విభాగాల్లో క్వాలిఫికేషన్ రౌండ్ల ద్వారా మెయిన్ డ్రాలోకి ప్రవేశించి విశేష ప్రతిభ కనబరిచారు.

పురుషుల సింగిల్స్ క్వాలిఫికేషన్ ఫైనల్లో,వేణు ముప్పాల తమిళనాడు క్రీడాకారుడు శివ శంకర్ పై 57 నిమిషాల పాటు సాగిన ఉత్కంఠభరిత మూడు సెట్ల పోరులో విజయం సాధించారు. మొదటి సెట్ను 15-9 తేడాతో గెలిచిన వేణు, రెండో సెట్ను 12-15తో కోల్పోయినా, మూడో సెట్లో 15-11తో గెలిచి మెయిన్ డ్రాలోకి ప్రవేశించారు.

పురుషుల డబుల్స్‌లో,వేణు ముప్పాల జ్ఞాన ప్రసాద్ రెడ్డితో జతకట్టి నాలుగు సంవత్సరాల కృషికి ఫలితంగా ముఖ్యమైన విజయాన్ని అందుకున్నారు.



క్వాలిఫికేషన్ ఫైనల్లో మహారాష్ట్ర టాప్ సీడ్ జోడీ సచిన్ భారతి, కౌశిక్ వర్తక్‌లపై మొదటి సెట్ను 13-15తో కోల్పోయినా, అనంతరం 15-10, 15-13తో తిరిగి గెలిచి 74 నిమిషాల పోరులో మెయిన్ డ్రాలోకి ప్రవేశించారు.సింగిల్స్ మరియు డబుల్స్ రెండు విభాగాల్లో క్వాలిఫికేషన్ నుంచి మెయిన్ డ్రాలోకి ప్రవేశించడం ఒక అరుదైన, విశిష్టమైన సాధనగా నిలిచింది.

మిక్స్‌డ్ డబుల్స్‌లో వేణు ముప్పాల కర్ణాటకకు చెందిన శికా లాంబ్‌తో కలిసి పోటీ పడి, క్వాలిఫికేషన్ ఫైనల్లో చంద్ చావత్, మధుస్మిత జోడీపై మొదటి సెట్ను 15-13తో గెలిచినప్పటికీ, తరువాతి సెట్లను 11-15, 13-15తో కోల్పోయి తృటిలో మెయిన్ డ్రాను కోల్పోయారు.వేణు ముప్పాల జాతీయ స్థాయి క్రీడాకారుడు మరియు మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్‌గా, భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్నారు.






# సమస్యల వలయంలో సర్కార్ బడి..

## అసంపూర్తిగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు..
## స్కూల్ చుట్టూ చెత్త,డిస్మెంటల్ డంపింగ్..
## రోడ్డు,స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ లేక విద్యార్థుల అవస్థలు..
## ఆ రహదారిపై నడవాలంటే విద్యార్థులకు నరకమే..

ప్రజావినికిడి, (హైదరాబాద్):
ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ అనేక సమస్యలు దర్శనమిస్తున్నాయి.పటాన్‌చెరువు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి చూస్తే అభివృద్ధి అనే మాట కేవలం ప్రసంగాలకే పరిమితమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. "ప్రజా పాలన, పట్టణ ప్రగతి" అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం, వాస్తవ పరిస్థితులను చూసే దృష్టి కోల్పోయిందా.? అనే సందేహం కలుగుతోంది. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన పాఠశాలలు, ఇప్పుడు ప్రమాదాలకు కేంద్రాలుగా మారిపోవడం ఆందోళన కలిగించే విషయం.

### స్కూలు దారి సరిగా లేదు..

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కష్టాలు చెప్పలేనివి
పాఠశాలకు వెళ్లే రహదారి సక్రమంగా లేకపోవడం వల్ల చిన్నారులు రోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని బురదతో నిండిపోయే రహదారుల్లో నడవలేక విద్యార్థులు జారిపడుతూ గాయాల పాలవుతామని పుస్తకాలు, యూనిఫామ్‌లు చెడిపోవడం సాధారణమైపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా స్కూలు బయట చెత్తాచెదారంతో నిండిపోతుంది. గతంలో మున్సిపల్ సిబ్బంది శుభ్రపరిచే వారిని ప్రస్తుతం వారు శుభ్రపరచకపోవడంతో చెత్తాచెదారం తాండవిస్తుందని విద్యార్థులకు దుర్గంధం వ్యాపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చదువుకోవడానికి స్కూలుకు వెళ్లే పిల్లలు ఇంతటి ఇబ్బందులు పడటం నిజంగా దురదృష్టకరం.

### మూత్రశాలల ముందు ఉన్న స్థలం పరిస్థితి దారుణం..

చాలావరకు ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలల నిర్వహణ మరింత బాధాకరంగా ఉంటుంది కానీ ఇక్కడ శుభ్రత పాటిస్తున్న, బండలు లేకపోవడం వల్ల విద్యార్థులు అక్కడికి వెళ్లడానికే భయపడుతున్నారు. కొన్ని సమయాలలో రాళ్ల మొక్కలు కాళ్లకు గుచ్చుకుంటున్నాయని ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రహరీ గోడ లేక భయంతో విద్యార్థులు

పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం మరో పెద్ద సమస్యగా మారింది. పాములు, విషపురుగులు స్కూల్ ప్రాంగణంలోకి అప్పుడప్పుడు వస్తాయని పొరపాటున ఈ విద్యార్థికైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటని వాళ్ల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని సమయాలలో చిన్నారులు భయంతో వణికిపోతూ చదువు కొనసాగిస్తున్నారు. ఎప్పుడైనా ప్రమాదం సంభవించే పరిస్థితి ఉన్నప్పటికీ, బాధ్యత వహించి ప్రహరీ గోడ నిర్మించాల్సిన అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు

### ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంపై స్థానిక ప్రజలు ఆగ్రహం..

ప్రభుత్వ పాఠశాలలపై స్థానిక ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు సమస్యలు తీర్చడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని విద్యార్థుల
తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గాన్ని ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఈ సమస్యలు కనిపించట్లేదా.? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎక్కడ పోయాయని నిలదీస్తున్నారు. పాఠశాలలు బాగుపడకపోతే అభివృద్ధి గురించి మాట్లాడటానికి అర్హత ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వానికి పాఠశాలల అభివృద్ధిపై ఆసక్తి లేదా.?

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై విద్యాశాఖ అధికారులకు సరైన దృష్టి లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది.కోట్ల రూపాయల బడ్జెట్‌లు ప్రకటిస్తున్నప్పటికీ, వాటి ఫలితాలు గ్రామీణ,పట్టణ పాఠశాలల్లో కనిపించడం లేదని విద్యార్థుల కోసం కేటాయించిన నిధులు ఎక్కడికి వెళ్తున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### ప్రజా పాలన, పట్టణ ప్రగతి కార్యక్రమం కేవలం పేరుకేనా.?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 99 రోజుల
ప్రజా పాలన, పట్టణ ప్రగతి కార్యక్రమాల పేరుతో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నప్పటికీ,పాఠశాలల దుస్థితి మారకపోవడం ఆశ్చర్యకరం కలిగిస్తోంది.ఈ కార్యక్రమాలు నిజంగా అమలు అవుతున్నాయా.? లేక కేవలం కాగితాలపైనే పరిమితమవుతున్నాయా.? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు వద్ద
పాఠశాలలు అంటే కేవలం భవనాలు కాదు,అవి భవిష్యత్తును నిర్మించే విద్యాలయాలు, అలాంటి చోట మౌలిక సదుపాయాలు లేకపోవడం అనేది విద్యార్థుల హక్కుల ఉల్లంఘన. ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే, అధికారులు వెంటనే స్పందించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు





# ప్రమాదంలో కోహ్లీ భారీ రికార్డ్ తొక్కి పడేసేందుకు సిద్ధమైన ఐదుగురు




2016లో విరాట్ కోహ్లీ ఒకే సీజన్‌లో 973 పరుగులు సాధించి అరుదైన చరిత్ర సృష్టించాడు. ఆ సీజన్‌లో అతని సగటు 81.08 కాగా నాలుగు శతకాలు, ఏడు అర్ధశతకాలు సాధించాడు. ఇప్పటి వరకు ఎవరూ ఈ రికార్డును అధిగమించలేకపోయారు.అద్భుతమైన ఫామ్‌లో సంజు శాంసన్..భారత ఓపెనర్ సంజు శాంసన్ ప్రస్తుతం అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల జరిగిన అంతర్జాతీయ పోటీలో అతని ప్రదర్శన విశేషంగా నిలిచింది. తక్కువ మ్యాచ్‌లలోనే భారీ పరుగులు సాధించి జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ ఫామ్ కొనసాగితే అతను రికార్డును బద్దలు కొట్టే అవకాశం ఉంది.విరాట్ కోహ్లీ మళ్లీ చరిత్ర సృష్టిస్తాడా.విరాట్ కోహ్లీ గత సీజన్‌లో కూడా అద్భుతంగా రాణించాడు. నిరంతర స్థిరత్వం అతని బలం. అతను మళ్లీ తన రికార్డును తానే చెరిపేసే సామర్థ్యం కలిగి ఉన్నాడు. అనుభవం, పరుగుల ఆకలి కలిస్తే మరో చరిత్ర సాధ్యమే.ఐడెన్ మార్క్రమ్ స్థిరమైన ప్రదర్శన..దక్షిణాఫ్రికా బ్యాటర్ ఐడెన్ మార్క్రమ్ కూడా మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల జరిగిన పోటీల్లో అతని ప్రదర్శన స్థిరంగా ఉంది. ఓపెనర్‌గా ఎక్కువ బంతులు ఆడే అవకాశం ఉండటం అతనికి భారీ స్కోర్లు సాధించడంలో సహాయపడుతుంది.ఫిన్ అలెన్ దూకుడు ఆట..న్యూజిలాండ్ ఓపెనర్ ఫిన్ అలెన్ దూకుడు బ్యాటింగ్‌కు ప్రసిద్ధి. ప్రారంభ ఓవర్లలోనే భారీ షాట్లతో మ్యాచ్‌ను మార్చగలడు. అతని వేగం కొనసాగితే ఈ సీజన్‌లో భారీ పరుగులు నమోదు చేసే అవకాశం ఉంది.వైభవ్ సూర్యవంశీ సెన్సేషన్..యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే తన ప్రతిభను నిరూపించాడు. అరంగేట్రంలోనే శతకం సాధించడం అతని ధైర్యాన్ని చూపించింది. దూకుడు ఆటతో అతను ఆశ్చర్యకర ఫలితాలు ఇవ్వగలడు.ఈ సీజన్‌లో ఒకే సీజన్ అత్యధిక పరుగుల రికార్డు భంగపడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ ఐదుగురు ఆటగాళ్లు తమ ఫామ్ కొనసాగిస్తే కొత్త చరిత్రకు సాక్ష్యం కావచ్చు.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బ్యాడ్‌న్యూస్ బిగ్ షాక్ ఇవ్వబోతున్న కేంద్రం




ప్రైవేట్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇవ్వనుందని తెలుస్తోంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్‌వో) ఖాతాదారులకు బ్యాడ్ న్యూస్ అందించనుంది. పీఎఫ్ బ్యాలెన్స్ మొత్తంపై కేంద్ర ప్రభుత్వం వార్షిక వడ్డీ రేటును అందిస్తూ ఉంటుంది. కానీ ఈ సారి వడ్డీ రేటులో కేంద్రం కొత పెట్టనుందని తెలుస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీని ప్రకటించింది. కానీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇంకా ఎంత వడ్డీ ఇస్తామనేది ప్రకటించలేదు. త్వరలోనే ఈ వడ్డీ రేట్లను ప్రకటించనుండగా.. ఈ సారి తగ్గించనుందని సమాచారం. త్వరలో జరగనున్న ట్రస్టీల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే పీఎఫ్ అకౌంట్లు ఉన్నవారికి షాక్ అని చెప్పవచ్చు.ఎంత తగ్గించే అవకాశం ఉందంటే..?2025-26 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటు 8 నుంచి 8.20 శాతంగా ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం వడ్డీ రేటు 8.25 శాతంగా ఉండగా.. ఇందులో కొత విధించనున్నారని సమాచారం. ఈపీఎఫ్‌వోకు సంబంధించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు వడ్డీ రేటును నిర్ణయిస్తూ ఉంటాయి. మార్చిలో ఈ ట్రస్టీల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీ రేట్లను నిర్ణయించి కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదానికి పంపుతారు. ఆర్థికశాఖ అనుమతి ఇచ్చిన అనంతరం ఈపీఎఫ్‌వో అధికారికంగా వడ్డీ రేట్ల గురించి ప్రకటన విడుదల చేస్తుంది.పీఎఫ్ వడ్డీ లెక్కింపు ఎలా..?నెలవారీ ప్రాతిపదికన ఈపీఎఫ్ వడ్డీను లెక్కిస్తారు. ప్రతీ ఆర్థిక సంవత్సరం చివరిలో వీటిని జమ చేస్తారు. ఉదాహరణకు వార్షిక వడ్డీ రేటు 8.25 శాతంగా జమ చేస్తారు. యజమాని వాటా 12 శాతం ఉంటే.. నెలవారీ రేటు సుమారు 0.688 శాతంగా ఉంటుంది. ఉద్యోగి బేసిక్ శాలరీ, డీఏలో 12 శాతం ఈపీఎఫ్‌కు జమ చేస్తారు. యజమాని వాటా 12 శాతం విభజించబడింది. ఇందులో 8.33 శాతం ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (ఇూరా)లో జమ చేస్తారు. ఇది నెలకు గరిష్ఠంగా రూ. 1,250 వరకు ఉంటుంది. ఇక మిగిలిన 3.67 శాతం ఈపీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఇప్పుడు వడ్డీ తగ్గించడం వల్ల పీఎఫ్ సేవింగ్స్‌పై వచ్చే వడ్డీ గత ఏడాది కంటే తక్కువగా వస్తుంది.త్వరలో కొత్త యాప్అటు ఏప్రిల్‌లో ఈపీఎఫ్‌వో కొత్త యాప్ రానుంది. ఈ యాప్‌లో యూపీఐ ద్వారా మనీ విత్ డ్రా చేసుకునే సౌకర్యంతో పాటు పాస్ బుక్ డీటైల్స్ చేసుకోవచ్చు. ఇక క్లెయిమ్స్ చాలా వేగంగా పరిష్కారం అవుతాయి. అలాగే ఉద్యోగులు ఫిర్యాదు చేయడానికి ఆప్షన్ ఉంటుంది. వేగంగా ఫిర్యాదులు పరిష్కరించేలా చర్యలు చేపడతారు. ఈ యాప్‌లో పీఎఫ్ సేవలు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉండనున్నాయి.

# గ్యాస్ సిలిండర్ల ధరలు మరింత పెరుగుతాయా?



ఖతార్ పారిశ్రామిక నగరం, ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్‌ఎన్‌జీ కేంద్రమైన రాస్ లఫాన్‌పై ఇరాన్ చేసిన దాడి ప్రపంచానికి వినాశకరంగా పరిణమించవచ్చు. ఖతార్ గ్యాస్ కేంద్రాలపై ఇరాన్ వేగంగా జరిపిన దాడుల వల్ల మధ్యప్రాచ్యం సహజ వాయువు (ఎల్‌ఎన్‌జీ) ఎగుమతి సామర్థ్యానికి గణనీయమైన నష్టం వాటిల్లుతుందని, దీనివల్ల బిలియన్ల డాలర్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఖతార్ ఇంధన శాఖ మంత్రి సాద్ అల్-కాబీ అన్నారు.

ఇరాన్ ఎప్పుడు దాడి చేసింది?

ఇరాన్ మార్చి 18వ తేదీ రాత్రి తన మొదటి దాడిని ప్రారంభించింది. సహజ వాయువును క్లీన్ డీజిల్, కిరోసిన్ వంటి ద్రవ ఇంధనాలుగా మార్చే పెర్ల్ జీటీఎల్ ప్లాంట్‌పై ఐదు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడం వల్ల దానికి గణనీయమైన నష్టం వాటిల్లింది. ఇరాన్ తాజా క్షిపణి దాడి దాని పైప్‌లైన్ నెట్‌వర్క్, నిల్వ ట్యాంకులను లక్ష్యంగా చేసుకుని ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేసింది.ఇరాన్ మార్చి 19న ఖతార్‌లోని అనేక ఎల్‌ఎన్‌జీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని రెండవ దాడి చేసింది. రాస్ లఫాన్‌లోని రెండు ఉత్పత్తి యూనిట్లు, మొత్తం 14 ఎల్‌ఎన్‌జీ ట్రాన్స్-గ్యాస్ యూనిట్లు లక్ష్యంగా చేసుకున్నాయి. ఖతార్ ఎనర్జీ సీఈఓ కాబీ మాట్లాడుతూ.. "ఒక 'సోదర' ముస్లిం దేశం చేత, ముఖ్యంగా పవిత్ర రంజాన్ మాసంలో ఖతార్, మొత్తం ప్రాంతం ఇటువంటి దాడికి గురవుతుందని నేను కలలో కూడా ఖతార్ ఎల్‌ఎన్‌జీభారతదేశం తన ఎల్‌ఎన్‌జీ అవసరాలలో గణనీయమైన భాగాన్ని సుమారు 40-50 శాతాన్ని ఖతార్ నుండి దిగుమతి చేసుకుంటుంది. సరఫరా తగ్గితే, దేశంలో సీఎన్‌జీ, పీఎన్‌జీ ధరలు నిస్సందేహంగా పెరుగుతాయి.జీ ఎగుమతి సామర్థ్యంలో 17% పూర్తిగా దెబ్బతిన్నదని, దీనివల్ల ఏటా సుమారు $20 బిలియన్ల ఆదాయ నష్టం వాటిల్లే అవకాశం ఉందని కాబీ తెలిపారు. మరమ్మతులు అవసరమని, దీనివల్ల రాబోయే మూడు నుండి ఐదు సంవత్సరాల పాటు 12.8 అంతరాయం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.భారతదేశం తన ఎల్‌ఎన్‌జీ అవసరాలలో గణనీయమైన భాగాన్ని సుమారు 40-50 శాతాన్ని ఖతార్ నుండి దిగుమతి చేసుకుంటుంది. సరఫరా తగ్గితే, దేశంలో సీఎన్‌జీ, పీఎన్‌జీ ధరలు నిస్సందేహంగా పెరుగుతాయి.

# ఫ్యాన్స్‌కు బిగ్ షాక్ సీజన్‌కు ముందే ఇబ్బందుల్లో 9 జట్లు




ఈసారి ఐపీఎల్ సీజన్ మొదలయ్యేలోపే కనీసం ఐదుగురు ఆటగాళ్లు పూర్తిగా బయటపడ్డారు. సాధారణంగా రెండు మూడు గాయాలే కనిపిస్తాయి. కానీ, ఈసారి సంఖ్య పెరగడం ప్రత్యేకంగా నిలిచింది. మరికొంత మంది ఆటగాళ్లు ఆలస్యంగా జట్టులో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. పది జట్లలో ఒకటే జట్టు పూర్తిగా సిద్ధంగా ఉండగా మిగతా జట్లు గాయాల సమస్యతో తంటాలు పడుతున్నాయి.కోల్‌కతా, చెన్నై జట్లకు భారీ దెబ్బ.కోల్‌కతా జట్టుకు భారీ షాక్ తగిలింది. ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు పూర్తిగా బయటపడ్డారు. మరో బౌలర్ ఇంకా ఫిట్ కాలేదు. దీంతో వారి బౌలింగ్ విభాగం బలహీన పడింది.చెన్నై జట్టుకూ ఇబ్బందులు తప్పలేదు. ఒక ప్రముఖ ఫాస్ట్ బౌలర్ గాయంతో తప్పుకున్నాడు. మరో ఆల్ రౌండర్ మొదటి మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడం అనుమానంగా ఉంది. హైదరాబాద్, బెంగళూరు పరిస్థితి కూడా కష్టమే. హైదరాబాద్ జట్టులో కీలక బౌలర్ గాయంతో పోటీకి ముందే దూరమయ్యాడు. జట్టు నాయకుడి ఫిట్ నెస్‌పై ఇంకా స్పష్టత లేదు. మరో బౌలర్ కూడా ఇంకా పూర్తిగా సిద్ధం కాలేదు. బెంగళూరు జట్టులో కీలక బౌలర్ మొదటి కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశముంది. మరో విదేశీ బౌలర్ కూడా ఫిట్ నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదు.లక్నో రాజస్థాన్‌కు ఎదురుదెబ్బ. లక్నో జట్టు ఒక ప్రధాన స్పిన్ బౌలర్ కోసం ఎదురు చూస్తోంది. అతను ఫిట్ అయితేనే జట్టులో చేరే అవకాశం ఉంది.రాజస్థాన్ జట్టు ఒక ఆల్ రౌండర్‌ను కోల్పోయింది. గాయం కారణంగా అతను పూర్తిగా పోటీకి దూరమయ్యాడు.మరో జట్టులోని యువ ఆటగాడు కూడా శస్త్రచికిత్స కారణంగా బయటపడ్డాడు.ఢిల్లీ, పంజాబ్ జట్లకు భిన్నమైన సమస్యలు.ఢిల్లీ జట్టులో కీలక బౌలర్ ఆలస్యంగా జట్టులో చేరనున్నాడు. ఇది గాయం వల్ల కాదు పనిభారం నిర్వహణ కారణంగా తీసుకున్న నిర్ణయం.పంజాబ్ జట్టులో మరో ప్రముఖ బౌలర్ కుటుంబ కారణాల వల్ల ప్రారంభ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడు.

# బంగారం ధరలు మళ్లీ డౌన్



భారతీయ సంస్కృతిలో బంగారం, వెండిలకు ఉన్న ప్రాముఖ్యత అపారం. నిరంతరం పెరుగుతూ సామాన్యులకు దూరమైన ఆభరణాల ధరలు, ఇటీవల భారీగా తగ్గాయి. బంగారం ధర రూ.1,100, వెండి ధర రూ.10,000 తగ్గడం కొనుగోలుదారులకు గొప్ప శుభవార్త. ప్రస్తుతం ఆభరణాలు కొనేందుకు లేదా పెట్టుబడి పెట్టేందుకు ఇది మంచి అవకాశంగా నిపుణులు భావిస్తున్నారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది మంచి సమయంగా చెప్పొచ్చు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా మంచి సమయంగా చెప్పొచ్చు.గత సంవత్సరం నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం.. నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం.ఇూ.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది. మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధర రూ. 1,100 తగ్గగా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది.ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.

# లక్నో ఈసారైనా.. మరో6రోజుల్లో



లక్నో సూపర్ జెయింట్స్(ఎల్ఎస్‌జీ) త్వరలో మొదలుకానున్న ఐపీఎల్ సీజన్‌కు సర్వశక్తులతో సిద్ధమవుతున్నది. సరిగ్గా నాలుగేండ్ల క్రితం లీగ్‌లో అరంగేట్రం చేసిన లక్నోకు టైటిల్ కలగానే మిగిలిపోయింది. అంచనాలకు మించి తొలి రెండు సీజన్లు ప్లేఆఫ్స్‌లోకి దూసుకొచ్చిన లక్నో గత రెండు సార్లు మాత్రం లీగ్ దశలోనే తమ పోరాటాన్ని ముగించింది. కేఎల్ రాహుల్ స్థానంలో నాయకత్వ పగ్గాలు అందుకున్న వికెట్‌కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ జట్టును అనుకున్న మేర ముందుకు నడిపించడంలో విఫలమయ్యాడు.ఈసారి గత అనుభవాలను తిరుగరాస్తూ సమష్టి ప్రదర్శనతో సత్తాచాటాలని పంత్ సేన పట్టుదలతో ఉంది. మిగతా జట్లతో పోలిస్తే ప్లేయర్ల గాయాల బాధ లేకపోవడం ఒకింత ఊరటనిచ్చే అంశం కాగా, షమీ, నోకియా, మోహిసిన్ ఖాన్, అవేశ్‌ఖాన్, మయాంక్ యాదవ్ లాంటి పేసర్లతో ప్రత్యర్థి గుండెల్లో దడపుట్టిస్తున్నది. మరో ఆరు రోజుల్లో మొదలుకానున్న లీగ్‌లో లక్నో బలాలు, బలహీనతలపై సమగ్ర విశ్లేషణ.బలంలక్నో జట్టులో హార్డ్‌హిట్టర్లకు కొదువలేదు. పొట్టి ఫార్మాట్‌లో తమ దూకుడైన బ్యాటింగ్‌తో మ్యాచ్ ఫలితాన్ని ఒంటిచేత్తో మార్చే శక్తి ఉన్న ప్లేయర్లు లక్నో సొంతం. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌పై తమదైన ఆటతీరుతో ముద్రవేసిన మార్క్మ,?ర జోష్ ఇంగ్లిస్, నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్..లక్నోకు కొండంత బలం. వీరిలో ఏ ఒక్కరు నిలదొక్కుకున్న మ్యాచ్ ఫలితం మారినట్లే. ఇటీవలి టీ20 ప్రపంచకప్‌లో మొదలుపెట్టే అవకాశముంది. మరోవైపు గత రెండు సీజన్లలో 499, కల్గిస్తున్నది.గత సీజన్‌లో ఘోరంగా విఫలమైన పంత్ ఈసారైనా మెరుపులు మెరిపిస్తాడని ఫ్రాంచైజీ భారీ ఆశలు పెట్టుకుంది. ఈసారి ఇంగ్లిస్, నోకియా, హసరంగ లాంటి ప్లేయర్లను వేలంలో తీసుకున్న లక్నో..వెటరన్ పేసర్ మహమ్మద్ షమీ, అర్జున్ టెండూల్కర్ ట్రేడ్ ద్వారా జట్టుకు ఎంపిక చేసుకుంది. అయితే 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత జట్టులో చోటు కోల్పోయిన షమీ దేశవాళీ సీజన్‌లో దుమ్మురేపాడు.తన సూపర్ స్వింగ్‌తో అటు సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీతో పాటు రంజీలో వికెట్ల వేట కొనసాగించాడు. ఎంత నిలకడగా రాణిస్తున్నా..జాతీయ సెలెక్టర్లు షమీ వైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం ఒకింత నిరుత్సాహానికి గురిచేస్తున్నది. 2027 వన్డే ప్రపంచకప్ కోసం ఇప్పటి నుంచే ప్లేయర్ల ఎంపికపై దృష్టి పెట్టిన బీసీసీఐ..షమీని ఏ మేరకు పరిగణనలోకి తీసుకుంటుంది అన్నది ఆసక్తికరంగా మారింది. షమీకి తోడు నోకియా, అవేశ్, మోహిసిన్ జత కలిస్తే లక్నో ఎంతటి లక్ష్యాన్ని కాపాడుకోగల్గుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# కల్కి-2' సినిమాతో.. ఒకప్పటి స్టార్ హీరో రీ ఎంట్రీ



ప్రభాస్ హీరోగా, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'కల్కి 2898ఎఢి'. ఈ సినిమా సీక్వెల్ కోసం సినీ ప్రేక్షకులు అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ పనులు జరుగుతున్నాయి. ప్రభాస్ లేకుండానే కొన్ని సీన్స్‌ని తెరకెక్కిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దుల్కర్ సల్మాన్ వంటి స్టార్స్‌తో భాగమైన సీన్స్‌ని చిత్రీకరిస్తున్నారు. తాజాగా ఈ మూవీలో మరో స్టార్ హీరో భాగమయ్యాడని తెలుస్తోంది. హైదరాబాద్‌లో కొనసాగుతున్న కల్కి-2 షూటింగ్ సెట్స్‌లోకి ప్రముఖ హీరో జె.డి.చక్రవర్తి కూడా ఎంట్రీ ఇచ్చినట్లు సమాచారం. అయితే, ఈ విషయం గురించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ మూవీలో ఆయన ప్రధానమైన పాత్రలో కనిపించనున్నారట. అతి త్వరలో ప్రభాస్ కూడా ఈ సెట్స్‌లో ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, ఈ చిత్రం నుంచి ఇప్పటికే దీపికా పదుకొనే తప్పుకున్న విషయం తెలిసిందే. ఆమె స్థానంలో మరో హీరోయిన్‌ని తీసుకోనున్నారు.

# రామ్ చరణ్ 'పెద్ది'లో మృణాల్ ఠాకూర్ ఐటమ్ సాంగ్..?

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'పెద్ది' సినిమాపై ఓ ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలోని ఓ ప్రత్యేక గీతంలో ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్ కనిపించనున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఈ స్పెషల్ సాంగ్‌లో మృణాల్‌తో పాటు మరో ఇద్దరు హీరోయిన్లు కూడా ఉంటారని కొందరు అంటుండగా, కేవలం ఆమె మాత్రమే ఉంటుందని మరికొన్ని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ వార్తలపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.ప్రస్తుతం 'పెద్ది' చివరి దశ షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులతో శరవేగంగా ముందుకు సాగుతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి సీనియర్ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.



# మూడ్రోజుల్లోనే 500 కోట్లు...

## బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న 'ధురంధర్ 2'

ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఈ సినిమా విడుదలైన కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 500 కోట్ల మార్కును దాటి సంచలనం సృష్టించింది. ముఖ్యంగా మూడో రోజైన శనివారం నాడు వసూళ్లు భారీగా పుంజుకోవడంతో ఈ చిత్రం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. భారత్‌లో ఈ సినిమా వసూళ్ల వివరాలు పరిశీలిస్తే... శాక్‌నిల్క్ (ఝఎఅఉశ్రీఎ) నివేదిక ప్రకారం శనివారం ఒక్కరోజే రూ. 113 కోట్ల నెట్ వసూళ్లు రాబట్టింది. గురువారం (మొదటి రోజు) రూ. 102.55 కోట్లు, శుక్రవారం (రెండో రోజు) రూ. 80.72 కోట్లు వసూలు చేసిన ఈ చిత్రం, మూడో రోజు భారీ వృద్ధితో మొత్తం మూడు రోజుల దేశీయ నెట్ వసూళ్లను రూ. 296.27 కోట్లకు చేర్చింది.దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ 'ధురంధర్ 2' తన హవా చూపిస్తోంది. ఓవర్సీస్‌లో సుమారు రూ. 96.50 కోట్ల గ్రాస్ వసూలు చేయడంతో మొత్తం గ్లోబల్ కలెక్షన్లు రూ. 501.04 కోట్లకు చేరాయి. ముఖ్యంగా నార్త్ అమెరికా (యూఎస్ఏ, కెనడా)లో భారతీయ సినిమాల్లో అత్యంత భారీ స్థాయిలో విడుదలైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. అక్కడ ఏకంగా 4,405 షోలలో ప్రదర్శితమవుతోంది. మూడో రోజు అడ్వాన్స్ సేల్స్ రూపంలోనే 2 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడై రూ. 23.70 కోట్లు వసూలు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి.ప్రస్తుత వసూళ్ల వేగాన్ని బట్టి చూస్తే, ఈ చిత్రం అంతిమంగా రూ. 2000 కోట్ల క్లబ్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. శాక్‌నిల్క్ సమాచారం ప్రకారం, ప్రస్తుతం ఈ క్లబ్‌లో 'దంగల్' (రూ. 2070 కోట్లు) మాత్రమే ఉంది. ఈ క్రమంలో 'ధురంధర్ 2'... 'జవాన్', 'కేజీఎఫ్ 2', 'బాహుబలి 2', అలాగే సిరీస్‌లోని మొదటి భాగమైన 'ధురంధర్' (రూ. 1307.35 కోట్లు) రికార్డులను అధిగమించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



# గోల్డ్ స్మగ్లింగ్: రూ.2 కోట్లు మోసపోయిన కన్నడ నటి రన్యా రావు!



కన్నడ చిత్ర పరిశ్రమను కుదిపేసిన గోల్డ్ స్మగ్లింగ్ కేసులో నిందితురాలైన నటి రన్యా రావుకు సంబంధించి ఓ విస్తుపోయే నిజం బయటపడింది. అక్రమ మార్గంలో కోట్లు సంపాదించాలని స్మగ్లింగ్ మొదలుపెట్టిన ఆమె, అదే ప్రయత్నంలో ఏజెంట్ చేతిలో మోసపోయి రూ.2 కోట్లు నష్టపోయినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలో వెల్లడైంది.
తక్కువ ధరకు నేరుగా ఆఫ్రికా గనుల నుంచి బంగారం కొనుగోలు చేయాలని రన్యా ప్లాన్ చేసింది. ఇందుకోసం 'బెన్' అనే ఉగాండా ఏజెంట్‌ను నమ్మింది. అయితే, ఆ ఏజెంట్ ఆమె నుంచి రూ.2 కోట్లు తీసుకుని, బంగారం ఇవ్వకుండా మోసం చేశాడు.
ఆఫ్రికాలో మోసపోయిన తర్వాత, రన్యా తన పంథా మార్చింది. దుబాయ్ మార్కెట్లో బంగారం కొని భారత్‌కు అక్రమంగా తరలించడం ప్రారంభించింది. తన సవతి తండ్రి సీనియర్ పోలీస్ అధికారి (ఏడీజీపీ) కావడంతో ఎయిర్‌పోర్టులో లభించే 'ప్రొటోకాల్' సౌకర్యాన్ని దుర్వినియోగం చేసింది. దీని ద్వారా కస్టమ్స్ అధికారుల కళ్లుగప్పి సులభంగా తప్పించుకునేది. 2024 మార్చి నుంచి 2025 మార్చి మధ్య కేవలం ఏడాది కాలంలోనే ఆమె 15 సార్లు దుబాయ్ వెళ్లివచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ పర్యటనల్లో సుమారు 127 కిలోల బంగారాన్ని స్మగ్లింగ్ చేసినట్లు ఈడీ తన ఛార్జ్ షీట్‌లో పేర్కొంది. దీని విలువ సుమారు రూ.102 కోట్లు ఉంటుందని అంచనా.ప్రస్తుతం ఈ కేసులో రన్యా రావు బెంగళూరు సెంట్రల్ జైలులో ఉంది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) ఆమెకు సుమారు రూ.102.55 కోట్ల భారీ జరిమానా విధించింది. ఈ కేసులో ఆమె తండ్రి పాత్రపై కూడా అంతర్గత విచారణ కొనసాగుతోంది.

# ఇండియా మొత్తం గర్వపడే సినిమా తీశాం..

## 'బైకర్' ఈవెంట్‌లో శర్వానంద్ టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానం



టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన 'బైకర్' సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. లేటెస్ట్ గా సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేయగా పాజిటివ్ రెస్పాన్స్ ని అందుకుంటోంది. ఇక ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్‌తో పాటు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, బన్నీ వాసు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. గతంలో తాను 'నారీ నారీ నడుమ మురారి' అని చెప్పి హిట్ కొట్టానని, ఇప్పుడు మళ్ళీ చెబుతున్నానని, ఈ 'బైకర్' తో బంపర్ బ్లాక్ బస్టర్ కొట్టడం ఖాయమని చాలా కాన్ఫిడెంట్‌గా చెప్పారు. కేవలం తెలుగులోనే కాకుండా ఇండియా మొత్తం మాట్లాడుకునే ఒక గొప్ప సినిమాను తీశామని శర్వా ధీమా వ్యక్తం చేశారు. ఈ సినిమాలో శర్వానంద్ తండ్రి పాత్రలో నటిస్తున్న యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దాదాపు రెండేళ్ల గ్యాప్ తర్వాత తనకు ఈ కథ బాగా నచ్చిందని, సెకండ్ హీరో పాత్ర అయినా సరే అడ్జస్ట్ అయిపోయి చేస్తున్నానని చెప్పారు. "నా కోసం మంచి క్యారెక్టర్లు ఉంటే తీసుకురండి, నేను చేయడానికి సిద్ధంగా ఉన్నాను" అంటూ ఇతర దర్శకులకు విజ్ఞప్తి చేశారు. శర్వానంద్, యూవీ క్రియేషన్స్ తనను ఒక హీరోలాగే గౌరవించారని, ఈ సినిమాలో ఉండే ఎమోషన్ అందరినీ కదిలిస్తుందని రాజశేఖర్ పేర్కొన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ డైరెక్టర్ అభిలాష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. తను అనుకున్న పాయింట్‌ను స్క్రీన్ మీద చాలా అద్భుతంగా ప్రెజెంట్ చేశాడని, ముఖ్యంగా విజువల్స్ రేసింగ్ సీన్లు హై రేంజ్ లో ఉన్నాయని మెచ్చుకున్నారు. శర్వానంద్ మేకోవర్ చూసి తాను షాక్ అయ్యానని, రాజశేఖర్ గారు ఒక కోచ్‌గా, తండ్రిగా ఈ సినిమాలో ప్రాణం పోశారని చెప్పారు. ఏప్రిల్ 3న విడుదల కాబోతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక కొత్త థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ సినిమా మేకింగ్ గురించి కొన్ని వివరాలు షేర్ చేసుకున్నారు. ఈ కథ 1990, 2000 కాలానికి సంబంధించిన రెండు వేర్వేరు టైమ్ లైన్స్‌లో సాగుతుందని, ఆ కాలం నాటి బైక్స్ వాతావరణాన్ని రీ క్రియేట్ చేయడం కోసం చాలా కష్టపడ్డామని చెప్పారు. కేవలం రేసింగ్ మాత్రమే కాకుండా, ప్రతి రేసు వెనుక ఒక బలమైన ఎమోషన్ ఉంటుందని, అదే ఈ సినిమాకు ప్రాణమని వివరించారు. శర్వానంద్ తన పాత్ర కోసం ఫిజికల్‌గా చాలా కష్టపడ్డారని, ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ చూసి అందరూ ఆశ్చర్యపోతారని అభిలాష్ తెలిపారు. బన్నీ వాసు, మాళవిక నాయర్ కూడా ఈ వేడుకలో సందడి చేశారు. యూవీ క్రియేషన్స్ అంటే తన సొంత సంస్థ లాంటిదని, ఈ సినిమా సెకండ్ హాఫ్ చూసిన తన మిత్రులు అదిరిపోయిందని చెప్పారని బన్నీ వాసు వెల్లడించారు. ఇక మాళవిక నాయర్ మాట్లాడుతూ.. రాజశేఖర్ గారితో కలిసి పనిచేయడం ఒక మంచి అనుభవమని, ట్రైలర్‌లో చూసింది కొంచెమేనని, సినిమాలో ఇంకా చాలా షాకింగ్ ఎలిమెంట్స్ ఉంటాయని చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ జిబ్రాన్, డీఓపీ యువరాజ్ కూడా సినిమా అవుట్‌పుట్ పట్ల చాలా సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. ఇక 'బైకర్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ సినిమాపై ఉన్న హైప్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లింది. ఇండియాలోనే ఫస్ట్ టైమ్ మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా టెక్నికల్‌గా చాలా స్ట్రాంగ్‌గా ఉందని మేకర్స్ మాటలను బట్టి తెలుస్తోంది. ముఖ్యంగా సౌండ్ డిజైన్ ఆర్ఆర్ గురించి ఇండస్ట్రీలో ఇప్పటికే పాజిటివ్ చర్చ జరుగుతోంది. ఇక ఏప్రిల్ 3న ఈ రేసింగ్ డ్రామా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613